www.akshratimes.com

తెలుగు దినపత్రిక

# అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

RNI.NO : APTEL/2022/90211

సంపుటి : 03 సంచిక : 257 పేజీలు : 08, వెల రూ. 1 రూ/ www.akshratimes.com సోమవారం 22 - 12 - 2025

Published by ANANTAPURAM : Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla,Ntr, Karimnagar,Gunturu,East Godavari, West Godavari, Kakinada, Eluru, Sri Potti Sriramulu Nellore, Kurnool



పౌల్ట్రీ చరిత్రలోనే తొలిసారి.. కొండెక్కిన కోడిగుడ్డు ధర! రిటైల్ మార్కెట్లో ఒక్కో గుడ్డు ధర రూ.8

# పార్టీ ఆదేశాలను తప్పక పాటించాల్సిందే


- ఆ ఎమ్మెల్యేలకు కౌన్సెలింగ్
- విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్
- వారి పనితీరుపై నివేదిక ఇవ్వండి
- ఎవరైనా పార్టీ ఆదేశాల్ని తు.చ. తప్పక పాటించాల్సిందేనని స్పష్టం
- పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలకు మంత్రి లోకేశ్ ఆదేశం
- పార్టీనే సుప్రీం అని, పార్టీ నిర్ణయాన్ని పాటించాల్సిందేని స్పష్టీకరణ
- సచివాలయం అద్దె ఇల్లు లాంటిది. పార్టీ సొంత ఇల్లు లాంటిది
- జిల్లాల్లో ఇన్‌ఛార్జి మంత్రులు డీఆర్సీ సమావేశం పెట్టినా, ఆ మర్నాడే పార్టీ సమావేశం నిర్వహించాలని లోకేశ్ స్పష్టం



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిన్నరలో టీడీపీ ఎమ్మెల్యేల పనితీరుపై నివేదిక ఇవ్వాలని పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలకు విద్య, ఐటీ శాఖల మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సూచించారు. పనితీరు బాగాలేని వారిని పిలిపించి పార్టీ కౌన్సెలింగ్ ఇస్తుందని తెలిపారు. అందరికీ పార్టీనే సుప్రీం అని, ఎవరైనా పార్టీ ఆదేశాల్ని తు.చ. తప్పక పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. "సచివాలయం అద్దె ఇల్లు లాంటిది. పార్టీ సొంత ఇల్లు లాంటిది. - మిగతా 2 లో

## టీడీపీ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఖరారు

- టీడీపీ లోక్‌సభ నియోజకవర్గ (జిల్లా) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను పార్టీ అధినేత చంద్రబాబు ఎంపిక , జాబితా విడుదల
- జిల్లా అధ్యక్షుల పేర్లను ప్రకటించిన చంద్రబాబు
- పార్టీ కోసం క్షేత్రస్థాయిలో అంకితభావంతో కష్టపడుతున్న కార్యకర్తలకు ఈ ఎంపికలో ప్రాధాన్యం
- సామర్థ్యంతో పాటు సామాజిక సమీకరణాలు, సీనియారిటీ, విధేయత తదితర అంశాలు పరిగణనలోకి



తెలుగుదేశం పార్టీ లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గాన్ని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పోస్టులకు వచ్చిన ప్రతిపాదనలను వడపోసి, వివిధ సామాజిక సమీకరణాల్ని దృష్టిలో ఉంచుకుని ఈ మేరకు జాబితాను ఖరారు చేశారు. మొత్తం 25 మంది అధ్యక్షుల్లో 14 బడుగు బలహీన వర్గాలకే కేటాయించడం విశేషం. మొత్తం 25 మంది పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుల జాబితాలో - మిగతా 2 లో


## జగన్ పుట్టిన రోజు సందర్భంగా సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు

- ఆరోగ్యంగా, దీర్ఘాయువుతో ఉండాలంటూ సీఎం ట్వీట్
- గవర్నర్, మంత్రి లోకేశ్ కూడా ట్విట్టర్‌లో శుభాకాంక్షలు
- తెలుగు రాష్ట్రాల్లో కేక్ కటింగ్, అన్నదానం చేస్తున్న జగన్ అభిమానులు



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ లో ఓ పోస్టు పెట్టారు. "వైఎస్ జగన్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మంచి ఆరోగ్యంతో దీర్ఘాయువు పొందాలని కోరుకుంటున్నా" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. - మిగతా 2 లో

## చార్జీలు పెంచిన రైల్వే శాఖ




- టికెట్ ధరల పెంపుపై రైల్వే శాఖ కీలక ప్రకటన
- ధరలు సవరించిన భారతీయ రైల్వే శాఖ
- డిసెంబర్ 26 నుంచి అమల్లోకి
- స్వల్ప దూర ప్రయాణాల టికెట్ ధరలు యథాతథం
- వివిధ కేటగిరీల టికెట్ ధరలపై ఓ మోస్తరు పెంపు
- రైల్వే దాదాపు రూ.600 కోట్ల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని అంచనా

## అదుపుతప్పి భూమి దిశగా దూసుకొస్తున్న స్టార్ లింక్ శాటిలైట్

- శాటిలైట్ ప్రొపల్షన్ ట్యాంకు నుంచి గ్యాస్ లీక్
- ఒక్కసారిగా 4 కిలోమీటర్ల కిందికి పడిపోయిన శాటిలైట్
- మరో వారం రోజుల్లో భూవాతావరణంలోకి ప్రవేశించే అవకాశం




## పవన్ కల్యాణ్ సిఫారసుతో రూ.35 కోట్లు కేటాయించడం హర్షణీయం

బండి సంజయ్

- కొండగట్టు అంజన్న క్షేత్రంలో 96 గదుల సత్రం నిర్మాణం
- పవన్ సిఫారసుతో నిధులు కేటాయించిన టీటీడీ
- దీని వల్ల భక్తులకు ఎంతో మేలు జరుగుతుందన్న బండి సంజయ్
- బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆయన విమర్శించారు




## సీఎం రేవంత్ రెడ్డి 'క్రిస్మస్' వ్యాఖ్యలపై బీజేపీ ఫైర్

- సోనియా వల్లే తెలంగాణలో క్రిస్మస్ చేసుకుంటున్నారన్న రేవంత్ రెడ్డి
- సోనియా గాంధీ చేసిన త్యాగాలే అందుకు కారణమని వెల్లడి
- సూర్యుడు కూడా సోనియా వల్లే ఉదయిస్తాడని చెబుతారేమో అంటూ బీజేపీ సెటైర్
- రేవంత్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన బీజేపీ జాతీయ నేతలు



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి క్రిస్మస్ వేడుకల్లో చేసిన వ్యాఖ్యలపై రాజకీయ దుమారం రేగింది. ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంతకీ రేవంత్ రెడ్డి ఏమన్నారంటే... ఇవాళ క్రిస్మస్ వేడుకలను తెలంగాణ రాష్ట్రంలో చేసుకుంటున్నామంటే అందుకు సోనియా గాంధీ చేసిన త్యాగాలే కారణమని అన్నారు. తెలంగాణ ఏర్పాటులో సోనియా గాంధీ ముఖ్య పాత్ర పోషించారని, డిసెంబరు నెల తెలంగాణకు ఎంతో ప్రత్యేకమైనదని అన్నారు. సోనియా పుట్టింది ఈ నెలలోనే, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది ఈ నెలలోనే అని వ్యాఖ్యానించారు. దీనిపై తెలంగాణ బీజేపీ స్పందించింది. గాంధీ కుటుంబం - మిగతా 2 లో

## ఇవాళ్టి వరకూ ఒక కథ రేపటి నుంచి మరో కథ

- రెండేళ్లు ఆగాం... ఇక ఆగేది లేదు
- మాజీ సీఎం , బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- సుదీర్ఘకాలం తర్వాత కేసీఆర్ ప్రెస్ మీట్
- ఇక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని హెచ్చరిక
- భూములు అమ్మడం తప్ప ఈ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని విమర్శలు
- సమైక్య రాష్ట్రంలో ఎక్కువ అన్యాయానికి గురైన జిల్లా పాలమూరు
- కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మొదటి నుంచి తెలంగాణకు శనిలా దాపురించిందని కేసీఆర్ అన్నారు



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సుదీర్ఘ కాలం తర్వాత ప్రెస్ మీట్ పెట్టారు. కాంగ్రెస్ సర్కారుపై సమరశంఖం పూరించారు. రెండేళ్లు ఆగామని, ఇక ఆగేది లేదని, ఇకపై ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని అన్నారు. రాష్ట్రంలో ఏం జరుగుతోంది... ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది? అని ప్రశ్నించారు. భూములు అమ్మడం తప్ప ఈ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఉపేక్షించేది లేదని, రాష్ట్రాన్ని రక్షించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ ప్రాజెక్టులు ఎందుకు ముందుకు వెళ్లడంలేదు, ఎవరి కుట్ర ఉంది... ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ విధానాలను ఎండగడతామని కేసీఆర్ హెచ్చరించారు. గోదావరి నీళ్ల దోపిడీపై ప్రభుత్వం - మిగతా 2 లో

# సంపాదకీయం

## మళ్లీ కాటేసిన ఉగ్రవాదం



ప్రశాంతంగా ఉన్నంతకాలమూ అంతా సవ్యంగా ఉందనుకోవటమే తప్పు ఉగ్రవాదం తీవ్రత ఎక్కడా తగ్గలేదని గత ఆదివారం ఆస్ట్రేలియాలోని సిడ్నీ బోండీ బీచ్‌లో చోటు చేసుకున్న ఉదంతం తెలియజేస్తోంది. హన్నూక సంబరాల్లో మునిగిన యూదు సమూహంపై తండ్రీకొడుకులిద్దరు తుపాకులతో దాడి చేసి 15 మందిని కాల్చిచంపటం, 40 మందిని గాయపర్చటం గమనిస్తే నిరంతర అప్రమత్తత ఎంత అవసరమో అర్థమవుతుంది.ప్రతిచోటా భద్రత కల్పించటం ప్రభుత్వాలకు సాధ్యం కాకపోవచ్చు. అందుకే వర్తమాన పరిస్థితుల్లో ఎవరికి వారు తమ చుట్టుపక్కల ఏం జరుగుతున్నదో అనునిత్యం గమనించుకోవడం తప్పనిసరి. తుపాకీ చట్టాలు ఎంతో కఠినంగా ఉండే ఆస్ట్రేలియాలో ఈ మాదిరి ఘటన జరిగి మూడు దశాబ్దాలవుతోంది. 1996లో పోర్ట్ ఆర్తర్‌లో ఒక దుండగుడు జరిపిన కాల్పుల్లో 35 మంది మరణించారు. గత రెండేళ్లలో యూదులకు వ్యతిరేకంగా దాదాపు 2,000 ఘటనలు జరిగినట్టు పోలీసు నివేదికలు చెబుతున్నాయి.ప్రస్తుత ఉదంతం కూడా దానికి కొనసాగింపే! ఇలాంటి నేపథ్యంలో నిఘా మరింత పక డ్బందీగా ఉంటే బాగుండేది. ఉన్మాదులు హఠాత్తుగా ఎక్కడైనా దాడులకు తెగబడొచ్చని ఇది రుజువుచేస్తోంది. ఆస్ట్రేలియా భిన్న జాతుల నిలయం. చాలా దేశాలతో పోలిస్తే అది స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు పెట్టింది పేరు. దేశ జనాభాలో యూదుల శాతం 0.4 శాతం.అంకెల్లో చెప్పు కోవాలంటే అది 1,17,000. అందులో చాలా కుటుంబాలు నాజీ జర్మనీలో హిట్లర్ ఉన్మాదాన్ని అధిగమించి అదృష్టవశాత్తూ బతికి బయటపడినవారివే. ఇజ్రాయెల్ పాల కులు గాజాపై రెండేళ్లపాటు ఎడతెగకుండా సాగించిన హంతకదాడుల్లో వేలాదిమంది మృత్యువాత పడ్డారు. ఇప్పటికీ ఆ దాడులు ఆగింది లేదు. దాన్ని ప్రపంచ దేశాల ప్రజలంతా నిరసించారు.అందులో యూదులు కూడా ఉన్నారు. ఆస్ట్రేలియా సైతం తీవ్రంగా ఖండించింది. అంతేకాదు, మొన్న ఆగస్టులో పాలస్తీనాను గుర్తించింది. ఆస్ట్రేలియాలో ఉంటున్న యూదులంతా ఇజ్రాయెల్ దుండగాన్ని సమర్థించారని కూడా చెప్పలేం. ఉగ్రవాద సంస్థ హమాస్ సాగించిన హత్యాకాండకు ఇజ్రాయెల్ ప్రతీకారం తీర్చుకోవటం సబబేనని భావించేవారు ఉంటే ఉండొచ్చు.అలాంటి వారిని సైతం ఒప్పించేలా, మార్చ గలిగేలా ఉద్యమాలు నిర్మించాలి తప్ప సంబంధం లేని అమాయక పౌరుల్ని చంపి ఇలాంటి ఉన్మాదులు ఏం సాధిస్తారు? ఇప్పుడు దాడికి పాల్పడిన తండ్రీకొడుకులకు గాజా ఉదంతం సాకు మాత్రమే. హైదరాబాద్ పాతబస్తీ నుంచి 27 ఏళ్ల క్రితం సాజిద్ అక్రం వలసపోగా, ఆరేళ్లక్రితమే అతని కుమారుడు నవీద్ ఫిలిప్పీన్స్‌లోని ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్(ఐఎస్)తో సంబంధాలు పెట్టుకున్నాడని, అప్పటినుంచి వారిద్దరికీ ఉన్మాదం తలకెక్కిందని అంటు న్నారు. గత నెలలో వారిద్దరూ ఫిలిప్పీన్స్ వెళ్లి సైనిక శిక్షణ తీసుకున్నారని పోలీసుల కథనం. ఆర్నెల్లక్రితం కొడుకుపై అనుమానం వచ్చి నిఘా సంస్థ అధికారులు ప్రశ్నించా రట కూడా! కొడుకు పేరుతో రిజిస్టరైన వాహనంలో పేలుడు పదార్థాలు, ఐఎస్ పతా కాలు ఉన్నట్టు పోలీసు సోదాలో బయటపడింది. ఉదంతం జరిగిన రోజే తండ్రిని పోలీసు బలగం కాల్చిచంపగా, కొడుకు సాజిద్‌ను సమీపంలోనే ఉన్న చిరువ్యాపారి అహ్మద్ అల్ అహ్మద్ చాకచక్యంగా పట్టుకోగలిగాడు. మృత్యువుకు ఎదురొడ్డి అతను చేసిన సాహస కార్యం వల్ల అనేకమంది ప్రాణాలు నిలబడ్డాయి. కానీ అహ్మద్ తీవ్రంగా గాయపడ్డాడు.ఈ ఉదంతంపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ విచిత్రంగా స్పందించారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ విధానాలు యూదు వ్యతిరేకతను ప్రోత్సహించే విగా ఉన్నందువల్లే ఈ ఉదంతం జరిగిందని వ్యాఖ్యానించారు. పాలస్తీనా రాజ్యం ఏర్ప డాలని కాంక్షించటం యూదు వ్యతిరేక చర్య ఎలా అవుతుందో నెతన్యాహూకే తెలియాలి. హమాస్ ఉగ్రవాదులు 2023 అక్టోబర్‌లో ఇజ్రాయెల్ భూభాగంలోకి చొరబడి 1,195 మంది ఆ దేశ పౌరుల్ని, విదేశీయులు కొందరిని చంపేశారు. 251మందిని బందీలుగా తీసుకెళ్లారు. ఆ విషయంలో ప్రభుత్వ భద్రతా వైఫల్యాన్ని కప్పిపుచ్చటానికి నెతన్యాహూ గాజాపై విరుచుకుపడ్డారు. ఇప్పుడాయన ఆల్బనీస్‌ను తప్పుపట్టేందుకు సిద్ధపడ్డారు! ఏదేమైనా ఆస్ట్రేలియా ఉదంతం ప్రపంచ దేశాల కళ్లు తెరిపించాలి. అత్యంత అప్రమత్తంగా ఉండకపోతే ఉగ్రవాద భూతం ఎక్కడైనా విరుచుకుపడొచ్చని తెలుసుకోవాలి.

## జగన్ పుట్టిన రోజు సందర్భంగా సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు

**మొదటిపేజీ తరువాయి** – ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో జగన్ సుదీర్ఘకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేశ్ కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. విజయసాయి రెడ్డి సోషల్ మీడియా వేదికగా జగన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా.. జగన్ పుట్టినరోజు సందర్భంగా ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తున్నారు. కేక్ కటింగ్ కార్యక్రమాలు, అన్నదానాలతో తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి 'క్రిస్మస్' వ్యాఖ్యలపై బీజేపీ ఫైర్

**మొదటిపేజీ తరువాయి** – వల్లే తెలంగాణలో సూర్యుడు ఉదయిస్తాడేమోనని కూడా చెబుతారేమో అని వ్యంగ్యం ప్రదర్శించింది. పొగడ్తలకు కూడా ఓ హద్దు ఉంటుందని, క్రిస్మస్ వేడుకలను కూడా సోనియాకు ఆపాదించడం సరికాదు అని తెలంగాణ బీజేపీ పేర్కొంది. రాజకీయ ప్రయోజనాల కోసం దేన్నైనా మార్చేస్తారు... ఒకరిని ఆకాశానికెత్తే ప్రక్రియలో అన్ని హద్దులూ దాటేశారు అంటూ విమర్శించింది. అటు, బీజేపీ జాతీయ నేతలు కూడా రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ఆర్పీ సింగ్ స్పందిస్తూ... ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. సోనియా ఏ రోజూ హిందూ విశ్వాసాలపై నమ్మకం చూపలేదని, ఆమె ఇప్పటికీ క్రైస్తవ మతాన్నే అనుసరిస్తున్నారని తెలిపారు. యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు తన నివాసంలో క్రిస్మస్ వేడుకలు జరిపారే కానీ, దీపావళి జరపలేదని ఆరోపించారు. బీజేపీ నేత రాజ్ పురోహిత్ స్పందిస్తూ... ఏసు క్రీస్తు త్యాగాలతో సోనియాను పోల్చడం పిచ్చికి పరాకాష్ఠ అని విమర్శించారు. దేశానికి ఆమె కుమారుడ్ని ఇచ్చారా? ఇది ఒక త్యాగమా? ముఖ్యమంత్రి జాగ్రత్తగా మాట్లాడాలి అని హితవు పలికారు.

## చార్జీలు పెంచిన రైల్వే శాఖ



**మొదటిపేజీ తరువాయి** – భారతీయ రైల్వే శాఖ టికెట్ ధరలను సవరించింది. ఏడాదికి రూ.600 కోట్ల ఆదాయం పొందడమే లక్ష్యంగా, టికెట్ ధరలను పెంచింది. పెంచిన ధరలు డిసెంబరు 26 నుంచి అమల్లోకి వస్తాయని రైల్వే శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. తాజా ధరల సవరణ ప్రకారం... 215 కిలోమీటర్ల వరకు జనరల్ టికెట్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. అంతకుమించి ఎక్కువ దూరం ప్రయాణించే వారికి కిలోమీటరుకు 1 పైసా చొప్పున అదనపు చార్జీ పడుతుంది. అదే సమయంలో ఎక్స్ ప్రెస్, మెయిల్, నాన్ ఏసీ రైళ్లలో కిలోమీటరుకు రెండు పైసలు చొప్పున పెరగనుంది. అటు, నాన్ ఏసీ రైళ్లలో 500 కిలోమీటర్ల దూరం ప్రయాణానికి టికెట్ పై అదనంగా రూ.10 పెంచారు.గడచిన దశాబ్దకాలంలో రైల్వే శాఖ తన కార్యకలాపాలను మరింత విస్తృతం చేసిందని, అందుకు అనుగుణంగా మానవ వనరుల శక్తి పెంచుకోవాల్సి ఉందని, ఆదాయం కూడా అవసరమని రైల్వే శాఖ తన ప్రకటనలో పేర్కొంది. 2024-25లో జీతాలు, ఇతర ఖర్చుల రూపేణా రూ.1.15 లక్షల కోట్లు చెల్లించగా, రూ.60 వేల కోట్లతో పెన్షన్లు చెల్లించామని, మొత్తంగా రూ.2.63 లక్షల కోట్ల వ్యయం అయిందని రైల్వే శాఖ వివరించింది. ఆదాయ పెంపు మార్గాల్లో భాగంగా ప్రయాణికులపై చార్జీలు పెంచడంతో పాటు సరకు రవాణాను అధికం చేయడంపైనా దృష్టిసారిస్తున్నామని వివరించింది.

# పార్టీ ఆదేశాలను తప్పక పాటించాల్సిందే



**మొదటిపేజీ తరువాయి** – అధికారంలో ఉన్నప్పుడే సచివాలయంలో ఉంటాం. అధికారం ఉన్నా, లేకపోయినా పార్టీ శాశ్వతం. ఎంత పెద్ద నాయకులకైనా పార్టీ నిర్ణయమే శిరోధార్యం. అందరూ పార్టీ లైన్‌కి లోబడి పనిచేయాల్సిందే" అని స్పష్టం చేశారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలతో ఆయన రెండున్నర గంటలపాటు భేటీ అయ్యారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు మధ్య అనుసంధాన బాధ్యత సమన్వయకర్తలదేనని స్పష్టంచేశారు. ఎమ్మెల్యేల పనితీరును మదింపు చేయడం మొదలు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులతో కలసి సమీక్ష సమావేశాలు నిర్వహించడం వరకు సమన్వయకర్తలు క్రియాశీలంగా వ్యవహరించాలన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులెవరైనా సమన్వయకర్తల ఫోన్లకు స్పందించకపోతే పార్టీ దృష్టికి తేవాలని వారికి తెలిపారు.ఆ పదవులు ఈ నెలాఖరుకు భర్తీ : జిల్లాల్లో ఇన్‌ఛార్జి మంత్రులు ఎప్పుడు డీఆర్‌సీ సమావేశం పెట్టినా, ఆ మర్నాడే పార్టీ సమావేశం కూడా నిర్వహించాలని లోకేశ్ స్పష్టం చేశారు. దానిలో ఇన్‌ఛార్జి మంత్రులతో పాటు ప్రాంతీయ సమన్వయకర్తలు పాల్గొనాలన్నారు. మిత్రపక్షాల మంత్రులు ఇన్‌ఛార్జులుగా ఉన్న జిల్లాల్లో స్థానిక ఎంపీతో కలిసి పార్టీ సమావేశం నిర్వహించాలని సూచించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న పార్టీ పదవుల్ని ఈ నెలాఖరుకు భర్తీ చేయాలన్నారు.పెండింగ్‌లో ఉన్న దేవాలయ కమిటీలు, మార్కెట్ యార్డులు, పీఏసీఎస్‌ల అధ్యక్షుల్లాంటి పోస్టుల్లో నియామకాల్ని వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. ఏపీపీఎస్సీ, బీసీ కార్పొరేషన్, వక్ఫ్‌బోర్డుల్లో పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు తీసుకోవాలని సమన్వయకర్తలకు లోకేశ్ సూచించారు. పార్టీ, నామినేటెడ్ పదవుల నియామకాల్లో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెగించి పోరాడినవారికే ప్రాధాన్యమివ్వాలని స్పష్టంచేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఇతర పార్టీల నుంచి వచ్చినవారెవరికైనా పదవులివ్వాలని ప్రతిపాదిస్తే నిర్దాక్షిణ్యంగా తిరస్కరించాలని చెప్పారు.ప్రతి నియోజకవర్గంలో అర్జీల స్వీకరణ : గడిచిన రెండున్నర నెలల్లో ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడిందని, ప్రజల నుంచి అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారని లోకేశ్ తెలిపారు. దాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా సమన్వయకర్తలు కృషి చేయాలన్నారు. పింఛన్ల పంపిణీ, స్వచ్ఛాంధ్ర లాంటి ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు చురుగ్గా పాల్గొనేలా చూడాలన్నారు.జిల్లా కార్యాలయాన్నీ ఒకే డిజైన్‌లో : పార్టీ జిల్లా కార్యాలయాల డిజైన్‌ని సమన్వయకర్తలతో సమావేశంలో ఖరారు చేశారు. వాటిలో కొన్ని అంతర్గత మార్పులు చేయాలని ఆర్కిటెక్ట్‌కి సూచించారు. ప్రతి జిల్లా కార్యాలయాన్నీ ఒకే డిజైన్‌లో నిర్మించనున్నారు. జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీ కార్యాలయాలకు స్థలాల ఎంపిక ప్రక్రియను ఈ నెలాఖరుకల్లా పూర్తిచేయాలని లోకేశ్ సూచించారు. నెల్లూరు విజయ డెయిరీ ఛైర్మన్ ఎంపిక ప్రక్రియపై చర్చ జరిగింది.ప్రతిపాదనల్లో ఉన్న పేర్లలోంచి ఛైర్మన్‌ను ఎంపికచేసే బాధ్యతను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు అప్పగించారు. పార్టీ కార్యకర్తలకు బీమా సదుపాయంపైనా ఆయన సమీక్షించారు. జనవరి నుంచి ఇప్పటివరకు రూ.38 కోట్లు పరిహారం చెల్లించినట్టు పేర్కొన్నారు. సమావేశంలో ప్రాంతీయ సమన్వయకర్తలు మంతెన సత్యనారాయణరాజు, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్, సుజయ్‌కృష్ణ రంగారావు, దీపక్‌రెడ్డి, కోవెలమూడి రవీంద్ర, వేపాడ చిరంజీవిరావు, మందలపు రవి, పెళ్లకూరు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# టీడీపీ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఖరారు

**మొదటిపేజీ తరువాయి** – బీసీలు 8, మైనార్టీ 1, ఎస్సీలు 4, ఎస్టీ 1, ఉండగా మిగిలిన 11మంది ఓసీలు ఉన్నారు. 5 గురు మహిళలకు చోటు కల్పించారు.జిల్లా పార్టీ అధ్యక్షులుగా పిలవబడే తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులను అధినేత చంద్రబాబు ప్రకటించారు. ఆ జాబితా పరిశీలిస్తే, శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులుగా మోదవలస రమేశ్, ప్రధాన కార్యదర్శిగా పీరికట్ల విఠల్ రావు నియమితులయ్యారు. విజయనగరానికి కిమిడి నాగార్జున, ప్రసాదుల వరప్రసాద్‌లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నియమితులయ్యారు. అరకు(ఎస్టీ) పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులుగా మోజోరు తేజోవతి, ప్రధాన కార్యదర్శిగా దత్తి లక్ష్మణరావు ఎంపికయ్యారు. విశాఖపట్నం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడుగా చోడే వెంకట పట్టాభిరాం, ప్రధాన కార్యదర్శిగా లొడగల కృష్ణకు బాధ్యతలు ఇచ్చారు.అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులుగా బత్తుల తాతయ్య బాబు, ప్రధాన కార్యదర్శిగా లాలం కాశి నాయుడు ఎంపికయ్యారు. అమలాపురం జిల్లా పార్టీ అధ్యక్షుడుగా గుత్తల సాయి, ప్రధాన కార్యదర్శిగా పాలం రాజు నియమితులయ్యారు. కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులుగా జ్యోతుల నవీన్, ప్రధాన కార్యదర్శిగా పెంకే శ్రీనివాస్ బాబా ఎంపికయ్యారు. రాజమండ్రి జిల్లా పార్టీ అధ్యక్షుడుగా బొడ్డు వెంకట రమణ చౌదరి, ప్రధాన కార్యదర్శిగా కాసి నవీన్‌లకు బాధ్యతలు అప్పగించారు. ఏలూరు పార్టీ అధ్యక్షుడుగా బడేటి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ముత్తారెడ్డి జగ్గవరపు నియమితులయ్యారు. నర్సాపురం జిల్లా పార్టీ అధ్యక్షుడుగా మంతెన రామరాజు, ప్రధాన కార్యదర్శిగా పితాని మోహన్ రావు ఎంపికయ్యారు.విజయవాడ జిల్లా పార్టీ అధ్యక్షుడుగా గద్దె అనురాధ, ప్రధాన కార్యదర్శిగా చెన్నుబోయిన చిట్టిబాబులకు బాధ్యతలు అప్పగించారు. మచిలీపట్నం పార్టీ అధ్యక్షుడుగా వీరంకి గురుమూర్తి, ప్రధాన కార్యదర్శిగా గోవు సత్యనారాయణ నియమితులయ్యారు. గుంటూరు పార్టీ అధ్యక్షుడుగా పిల్లి మాణిక్యరావు, ప్రధాన కార్యదర్శిగా పోతినేని శ్రీనివాసరావు ఎంపికయ్యారు. నర్సరావుపేట జిల్లా పార్టీ అధ్యక్షుడుగా షేక్ జానే సైదా, ప్రధాన కార్యదర్శిగా నల్లపాటి రామచంద్ర ప్రసాద్‌కు పార్టీ ఎంపిక చేసింది. బాపట్ల జిల్లా అధ్యక్షుడుగా సలగల రాజశేఖర్ బాబు, ప్రధాన కార్యదర్శిగా నక్కల రాఘవకు బాధ్యతలు ఇచ్చారు. ఒంగోలు జిల్లా పార్టీ అధ్యక్షుడుగా ఉగ్ర నరసింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొఠారి నాగేశ్వరరావు నియమితులయ్యారు.నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షుడుగా బీద రవిచంద్ర, ప్రధాన కార్యదర్శిగా చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి ఎంపికయ్యారు. తిరుపతి జిల్లా పార్టీ అధ్యక్షుడుగా పనబాక లక్ష్మీ, ప్రధాన కార్యదర్శిగా డాలర్ దివాకర్ రెడ్డి నియమితులయ్యారు. చిత్తూరు జిల్లా పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడుగా షణ్ముగ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వై.సునీల్ కుమార్ చౌదరి నియమితులయ్యారు. రాజంపేట కు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడుగా సుగవాసి ప్రసాద్ బాబు, ప్రధాన కార్యదర్శిగా పఠాన్ ఖాదర్ ఖాన్‌కు బాధ్యతలు ఇచ్చారు. కడప జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడుగా చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వై.ఎస్ జబీవుల్లా నియమితులయ్యారు.కర్నూలు జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడుగా గుడిశె కృష్ణమ్మ, ప్రధాన కార్యదర్శిగా పూల నాగరాజు యాదవ్ నియమితులయ్యారు. నంద్యాల జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడుగా గౌరు చరితారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎన్.ఎం.డి. ఫిరోజ్ నియమితులయ్యారు. అనంతపురం జిల్లా అధ్యక్షుడుగా పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా జి.శ్రీధర్ చౌదరి ఎంపికయ్యారు. హిందూపూర్ జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడుగా ఎం.ఎస్. రాజు, ప్రధాన కార్యదర్శిగా హనుమప్ప నియమితులయ్యారు.బడుగులకు ఎక్కువ పదవులు : సోషల్ ఇంజనీరింగ్‌లో భాగంగా బడుగులకు ఎక్కువ పదవుల కేటాయించారు. క్షేత్ర స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేలా పదవుల కేటాయింపు జరిగింది. పార్టీ విధేయులకు పెద్ద పీట వేస్తూ నేతలు, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగా పదవులు భర్తీ చేశారు. 25 పార్లమెంట్ అధ్యక్ష స్థానాలకు 14 పార్లమెంట్ పార్టీ అధ్యక్ష స్థానాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కేటాయించారు. 5గురు మహిళలకు పార్లమెంట్ అధ్యక్ష స్థానాలు దక్కాయి. మోజోరు తేజోవతి, గద్దె అనూరాధ, పనబాక లక్ష్మీ, గుడిశె కృష్ణమ్మ, గౌరు చరితా రెడ్డిలు పార్లమెంట్ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించనున్నారు. సీనియర్, జూనియర్ కాంబినేషన్లో ఈ పదవుల కేటాయింపు జరిగింది.నలుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీకి పార్లమెంట్ అధ్యక్ష పదవులు దక్కాయి. ఈ జాబితాలో బడేటి రాధాకృష్ణ, ఉగ్ర నరసింహారెడ్డి, గౌరు చరితా రెడ్డి, ఎంఎస్ రాజు, బీదా రవిచంద్ర యాదవ్ లు ఉన్నారు. కీలక పార్లమెంట్ నియోజకవర్గాల బాధ్యతలను సీనియర్ నేతలకు అప్పగించారు. నెల్లూరు పార్లమెంట్‌కు బీదా రవిచంద్ర, విజయవాడకు గద్దె అనూరాధ, తిరుపతి పార్లమెంటుకు పనబాక లక్ష్మీల నియామకం జరిగింది. గోదావరి జిల్లాల్లో సామాజిక సమీకరణాల ఆధారంగా పదవుల కేటాయించారు. క్షత్రియ వర్గం నుంచి మంతెన రామరాజు, కాపు సామాజిక వర్గం నుంచి జ్యోతుల నవీన్, శెట్టి బలిజ సామాజిక వర్గం నుంచి గుత్తల సాయికి చంద్రబాబు పార్లమెంట్ అధ్యక్ష పదవులిచ్చారు.త్రిసభ్య కమిటీ ఇటీవల ఖరారు చేసిన జాబితాలో అయిదుగురు పేర్లు మారాయి. దాదాపు ఖరారైన జాబితా మీడియా ద్వారా బయటకు వచ్చాక పలు చోట్ల నేతల నుంచి భిన్నాభిప్రాయాలు

| క.స | పార్లమెంట్ | అధ్యక్షులు | ప్రధాన కార్యదర్శి |
|---|---|---|---|
| 1. | అనకాపల్లి | బత్తుల తాతయ్య బాబు | లాలం కాశి నాయుడు |
| 2. | అరకు(ఎస్టీ) | మోజోరు తేజోవతి | దత్తి లక్ష్మణరావు |
| 3. | శ్రీకాకుళం | మోదవలస రమేశ్ | పీరికట్ల విఠల్ రావు |
| 4. | విశాఖపట్నం | చోడే వెంకట పట్టాభిరాం | లొడగల కృష్ణ |
| 5. | విజయనగరం | కిమిడి నాగార్జున | ప్రసాదుల వరప్రసాద్ |
| 6. | అమలాపురం | గుత్తల సాయి | పాలం రాజు |
| 7. | ఏలూరు | బడేటి రాధాకృష్ణ | ముత్తారెడ్డి జగ్గవరపు |
| 8. | కాకినాడ | జ్యోతుల నవీన్ | పెంకే శ్రీనివాస్ బాబా |
| 9. | నర్సాపురం | మంతెన రామరాజు | పితాని మోహన్ రావు |
| 10. | రాజమండ్రి | బొడ్డు వెంకట రమణ చౌదరి | కాసి నవీన్ |
| 11. | బాపట్ల | సలగల రాజశేఖర్ బాబు | నక్కల రాఘవ |
| 12. | గుంటూరు | పిల్లి మాణిక్యరావు | పోతినేని శ్రీనివాసరావు |
| 13. | మచిలీపట్నం | వీరంకి గురుమూర్తి | గోవు సత్యనారాయణ |
| 14. | నర్సరావుపేట | షేక్ జానే సైదా | నల్లపాటి రామచంద్ర ప్రసాద్ |
| 15. | విజయవాడ | గద్దె అనురాధ | చెన్నుబోయిన చిట్టిబాబు |
| 16. | చిత్తూరు | షణ్ముగ రెడ్డి | వై.సునీల్ కుమార్ చౌదరి |
| 17. | నెల్లూరు | బీద రవిచంద్ర | చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి |
| 18. | ఒంగోలు | ఉగ్ర నరసింహా రెడ్డి | కొఠారి నాగేశ్వరరావు |
| 19. | రాజంపేట | సుగవాసి ప్రసాద్ బాబు | పఠాన్ ఖాదర్ ఖాన్ |
| 20. | తిరుపతి | పనబాక లక్ష్మీ | డాలర్ దివాకర్ రెడ్డి |
| 21. | అనంతపురం | పూల నాగరాజు | జి.శ్రీధర్ చౌదరి |
| 22. | హిందూపూర్ | ఎం.ఎస్. రాజు | హనుమప్ప |
| 23. | కడప | చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి | వై.ఎస్ జబీవుల్లా |
| 24. | కర్నూలు | గుడిశె కృష్ణమ్మ | పూల నాగరాజు యాదవ్ |
| 25. | నంద్యాల | గౌరు చరితారెడ్డి | ఎన్.ఎం.డి. ఫిరోజ్ |

వ్యక్తమయ్యాయి. అందుకనుగుణంగా 5చోట్ల పేర్లు మార్పు జరిగినట్లు తెలుస్తోంది. అనకాపల్లి, కర్నూలు, నంద్యాల, నరసరావుపేట, అనంతపురంలలో గతంలో దాదాపు ఖరారైన పేర్లలో మార్పు జరిగింది. టీడీపీ లోక్‌సభ నియోజకవర్గ (జిల్లా) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను పార్టీ అధినేత చంద్రబాబు ఎంపిక చేశారు. ఎంపికైన నేతల పేర్ల జాబితాను టీడీపీ అధికారికంగా ప్రకటించింది. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో అంకితభావంతో కష్టపడుతున్న కార్యకర్తలకు ఈ ఎంపికలో ప్రాధాన్యం ఇచ్చినట్లు చంద్రబాబు పేర్కొన్నారు. అభ్యర్థుల సామర్థ్యంతో పాటు సామాజిక సమీకరణాలు, సీనియారిటీ, విధేయత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు.

# ఇవాళ్టి వరకూ ఒక కథ, రేపటి నుంచి మరో కథ


**మొదటిపేజీ తరువాయి** – స్పందించడంలేదని మండిపడ్డారు. పట్టిసీమ ద్వారా ఏపీ 80 టీఎంసీల గోదావరి నీటిని వాడుకుంటోందని అన్నారు. బచావత్ ట్రైబ్యునల్ ద్వారా ఎగువ రాష్ట్రాలకు ఆ 80 టీఎంసీలు ఇస్తామని ఏపీ చెప్పిందని తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్ర చెరో 20 టీఎంసీలు వాడుకుంటున్నాయని... బచావత్ ట్రైబ్యునల్ కేటాయింపులను పట్టించుకున్న వారే లేరని విచారం వ్యక్తం చేశారు. 40 టీఎంసీలు చాలని కేంద్రానికి ఎలా లేఖ రాస్తారని కాంగ్రెస్ సర్కారుపై మండిపడ్డారు. నాడు కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు పాలమూరుకు ద్రోహం చేశాయని ఆరోపించారు. ఎంత దద్దమ్మ ప్రభుత్వం అయినా పాత ప్రాజెక్టులు కొనసాగించాలని స్పష్టం చేశారు. ఇక మౌనంగా ఉండేదిలేదని, బహిరంగ సభలు నిర్వహించి నీళ్ల కోసం నిలదీస్తామని స్పష్టం చేశారు. సమైక్య రాష్ట్రంలో జరిగిన



మోసం నుంచి ఇప్పటికైనా బయటపడాలంటే, కొట్లాడి మన నీటి వాటా సాధించుకోవాలని అన్నారు.ఉమ్మడి రాష్ట్రానికి చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు మహబూబ్ నగర్ జిల్లాను దత్తత తీసుకున్నాడని వెల్లడించారు. కానీ అభివృద్ధి పేరిట ఇష్టానుసారం పునాదిరాళ్లు వేశారే కానీ, అభివృద్ధి మాట మరిచారని విమర్శించారు. ఆ పునాది రాళ్లన్నీ కలిపితే ఒక ప్రాజెక్టు పూర్తవుతుందని వ్యాఖ్యానించారు. ఆ సమయంలో ఒక్క చుక్క నీరు కూడా పొలాల్లోకి పారలేదని, దాంతో పాలమూరు నుంచి ముంబైకి వలసలు పెరిగాయని వివరించారు. ఆనాడు తాను నిలదీయబట్టే చంద్రబాబు జూరాల ప్రాజెక్టు నిర్మించాడని కేసీఆర్ పేర్కొన్నారు. ఆ తర్వాత ఓ టీడీపీ ఎమ్మెల్యే బాంబులతో ఆర్డీఎస్ కాలువను పేల్చేశాడని తెలిపారు. ఆనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటే తెలంగాణకు పెద్ద శాపంలా మారిందని, మహబూబ్ నగర్ జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందని కేసీఆర్ వెల్లడించారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మొదటి నుంచి తెలంగాణకు శనిలా దాపురించిందని అన్నారు.

# పవన్ కల్యాణ్ సిఫారసుతో రూ.35 కోట్లు కేటాయించడం హర్షణీయం


**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం 96 గదుల సత్రం నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) రూ.35.19 కోట్లు కేటాయించడం హర్షణీయమని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సిఫారసుతో ఈ నిధులు మంజూరు కావడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. దీని వల్ల కొండగట్టుకు వచ్చే భక్తులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.కొండగట్టు ఆలయ అభివృద్ధికి గతంలో రూ.100 కోట్లు కేటాయిస్తామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆయన విమర్శించారు. అలాగే ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నయా పైసా నిధులు కేటాయించకపోగా, ఆర్జిత సేవల ఛార్జీలను పెంచి భక్తులపై అదనపు భారం మోపుతోందని ఆరోపించారు.భక్తులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్ పాలకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే కొండగట్టు ఆలయానికి తగిన నిధులు కేటాయించి, అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.టీటీడీ నిధులతో నిర్మించనున్న సత్రం పూర్తయితే కొండగట్టు దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు



వసతి సౌకర్యాలు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# అదుపుతప్పి భూమి దిశగా దూసుకొస్తున్న స్టార్ లింక్ శాటిలైట్

**మొదటిపేజీ తరువాయి** – ఎలాన్ మస్క్ కు చెందిన స్టార్ లింక్ ప్రాజెక్టు శాటిలైట్లలో ఒకటి అదుపుతప్పి భూమి దిశగా దూసుకొస్తోంది. ఆ శాటిలైట్ లోని ప్రొపల్షన్ ట్యాంకులో ఉన్న గ్యాస్ తీవ్ర వేగంతో బయటికొచ్చేసిందని, దాంతో ఆ శాటిలైట్ ఒక్కసారిగా 4 కిలోమీటర్ల కిందికి వచ్చేసిందని స్పేస్ ఎక్స్ సంస్థ వెల్లడించింది.డిసెంబరు 17 నాటికి భూమి నుంచి 418 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఈ ఉపగ్రహం... మరో వారం రోజుల్లో భూవాతావరణంలోకి ప్రవేశించి కూలిపోతుందని వివరించింది. అయితే, దీనివల్ల భూమికి ఎలాంటి ప్రమాదం లేదని, అదే సమయంలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి కూడా ఎలాంటి ముప్పు లేదని స్పేస్ ఎక్స్ స్పష్టం చేసింది. భూవాతావరణంలోకి ప్రవేశించగానే, ఆ శాటిలైట్ కాలిపోతుందని తెలిపింది.కాగా, కూలిపోతున్న స్టార్ లింక్ శాటిలైట్ శకలాలను వరల్డ్ వ్యూ-3 అనే ఉపగ్రహం 241 కిలోమీటర్ల దూరం నుంచి ఫొటోలు తీసింది.



# డాక్టర్ రవితేజ కుమార్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం



**కురిచేడు,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** కురిచేడు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో డాక్టర్ రవితేజ కుమార్ ఆధ్వర్యంలో మొదటి రోజు పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతగా పూర్తయ్యింది. మండలంలో ప్రణాళిక ప్రకారం 30 బూతులు, రెండు ట్రాన్సిస్ట్ పాయింట్స్ మరియు మొబైల్ ద్వారా 4584 పిల్లలకి పోలియో చుక్కలు వెయ్యటం జరిగింది. మొబైల్ టీం కార్యక్రమం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ యోగేశ్వరమ్మ ఆధ్వర్యంలో జరిగింది. మొత్తానికి 95 శాతం ప్రగతిని సాధించటం జరిగింది. సోమవారం మరియు బుధవారం గృహ దర్శనల ద్వారా మిగిలిన 5 శాతం పిల్లలకు పోలియో చుక్కలు అందించి నూటికి నూరు శాతం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవితేజ కుమార్ తెలియజేయటం జరిగింది.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లా

# పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి

## - మహమ్మారి నుండి కాపాడండి: జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు



**ఒంగోలు,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** జిల్లాలో పిల్లలందరికీ రెండుచుక్కలు పోలియో వ్యాక్సిన్ వేయించి పోలియో మహమ్మారి నుండి కాపాడాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ప్రజలకు పిలుపు నిచ్చారు. ఆదివారం ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని రాజీవ్ గృహకల్ప అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లలకు జిల్లా కలెక్టర్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భం గా జిల్లాలో0 నుండి 5 సంవత్సరాల వయసు లోపు పిల్లలు 2 లక్షల 44 వేల112 మంది ఉన్నారని పిల్లలందరికీ నూరుశాతం పోలియో వ్యాక్సిన్ ఇవ్వడానికి చర్యలు తీసుకున్నా మని ఆయన చెప్పారు. జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల వయసులోపు పిల్లలందరికీ నిర్లక్ష్యం చేయకుండా పోలియో వ్యాక్సిన్ వేయించా లన్నారు. జిల్లాలో పోలియో వ్యాక్సిన్ మూడు రోజుల పాటు పిల్లలకి ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ నెల 21 ఆదివారం పోలియో దినం సందర్భంగా జిల్లాలోని అన్ని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, బస్టాండ్లలో, రైల్వే స్టేషన్ వద్ద పిల్లలకు పోలియో వ్యాక్సిన్ ఇవ్వడానికి చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. సోమవారం, మంగళ వారాలు వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామాల్లో,పట్టణాల్లో ప్రతి ఇంటికి వెళ్లి మిగిలిపోయిన పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేస్తారని ఆయన చెప్పారు. ఒంగోల్ రాజీవ్ గృహకల్ప అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చాలా బాగుంద ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోఅన్ని రకాల వైద్య సౌకర్యాలు ఉన్నాయని ఇక్కడ ప్రజలందరూ కూడా సద్వినియోగంచేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. రాజీవ్ గృహకల్ప అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రైవేట్ హాస్పిటల్ కు దీటుగా ఉందని ఇక్కడి ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి డబ్బులు వృధా చేసుకోకుండా ఇక్కడే వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. అనంతరం రాజీవ్ గృహకల్ప కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రాంగ ణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వర రావు, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అన్నా కీర్తన, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, వెంకాయమ్మ ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు







**దర్శి,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భముగా తాళ్లూరు వైస్సార్సీపీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొని కేక్ కట్ చేసి, పేదలకు దుస్తులు పంపిణీ చేయడం జరిగినది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్, వెంకాయమ్మ










**దర్శి,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** దర్శి లయోలా కాలేజీ లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో జిల్లా పరిషత్ ఛైర్మెన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే మరియు ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా పార్టీ కార్యాలయంలో జగన్ జన్మదిన వేడుకలు






**ఒంగోలు,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** మాజీ ముఖ్యమంత్రి వైస్సార్సీపీ అధ్యక్షులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భముగా ఒంగోలు పార్టీ ఆఫీస్ లో కేక్ కట్ చేసి రక్తదాన శిబిరం ను దర్శి ఎమ్మెల్యే మరియు ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి , జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సంతనూతలపాడు ఇంచార్జ్ మేరుగ నాగార్జున, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు ఇంచార్జ్ చుండూరు రవి, మాజీ ఎమ్మెల్యే కె. ఆదెన్న, రాష్ట్ర కార్యదర్శులు వై వెంకటేశ్వర్లు, బోట్ల రామారావు, పట్టణ అధ్యక్షులు కటారి శంకర్, మాజీ పిడిసిసి బ్యాంక్ ఛైర్మెన్ బన్ని తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు





**దర్శి,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** ముండ్లమూరు మండలం, వేముల గ్రామంలో వైస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి , జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్ర నరసింహారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



**దర్శి, డిసెంబర్21. అక్షర టైమ్స్:-** ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి హార్దిక శు భాకాంక్షలు తెలియజేసినారు. జిల్లా పార్టీని మరింత బలోపేతం చేస్తూ, కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపి, ప్రజాసేవలో విశిష్ట పాత్ర పోషించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు. మీ నాయకత్వంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని అన్నారు.

# ఘనముగా జగన్ జన్మదిన వేడుకలు





**కురిచేడు,డిసెంబర్ 21.అక్షర టైమ్స్:-** సంక్షేమ పథకాల రథసారథి, మాటతప్పని మడమ తిప్పని నేతగా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సొంతం చేసుకొన్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు, కురిచేడు మండలం, పేరుంబొట్లపాలెం గ్రామంలో, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి సారెడ్డి నాగిరెడ్డి ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రజలు మహిళలు నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సారెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి తండ్రి ఆశయాలను కొనసాగిస్తునే రైతులకోసం రైతు ముంగిటకే అనేక కార్యక్రమాలు అమలు చేసి రైతులను తలెత్తుకు తిరిగేలా చేశారన్నారు. విద్యా వైద్యం లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకవచ్చి నాడు నేడు తో పాఠశాలలు, వైద్య శాలల రూపురేఖలు మార్చిన ఘనత ఒక్క జగన్ కే దక్కుతుందని స్త్రీ సంక్షేమానికి పెద్దపీట వేసి మహిళలు తలెత్తుకు తిరిగేలా చేశారన్నారు. అనంతరం అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కోలా సంతోష్ కుమార్, నాయకులు పోలేబోయిన బాలేశ్వరరావు, అంజి, చెన్నంశెట్టి వెంకటేశ్వర్లు, కానాల రామిరెడ్డి పెదవెంకటరెడ్డి, కాశిరెడ్డి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజానికి కృషి చేద్దాం

## ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

## మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి





**ఒంగోలు,డిసెంబర్21.అక్షర టైమ్స్:** - ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజానికి కృషి చేద్దామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి పిలుపు నిచ్చారు. ఆదివారం ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం, తూర్పు నాయుడుపాలెం పంచాయితీ కార్యాలయంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి మంత్రి జిల్లాలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలి అని అన్నారు. తల్లి తండ్రులు బాధ్యతగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి, వారు భవిష్యత్తులో పోలియో వ్యాధి భారిన పడకుండా కాపాడుదాం అని అన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది జిల్లాలో ప్రతి ఇంటికి వెళ్లి 5 ఏళ్ల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలి అని అన్నారు. జిల్లాలో 100% పల్స్ పోలియో కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అధికారులను మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి ఆదేశించారు.

# పంచల ఫంక్షన్ కి హాజరైన బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, వెంకాయమ్మ



**దర్శి,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** దర్శి అద్దంకి రోడ్ లోని లక్ష్మి పద్మావతి కళ్యాణ మండపం లో ముత్తినీడి వారి పంచల ఫంక్షన్ కి జిల్లా పరిషత్ ఛైర్మెన్ బూచేపల్లి వెంకాయమ్మ , దర్శి ఎమ్మెల్యే మరియు ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి హాజరైనారు.

# దర్శి లో ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు






**దర్శి,డిసెంబర్21అక్షర టైమ్స్:-** మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్రెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ లు దర్శి లో వైస్సార్ కి నివాళు లర్పించి కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైయస్సార్సీపీ కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమం ను జయప్రదం చేయడం జరిగినది.

# పసుపుగల్లు గ్రామంలో జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు




**ముండ్లమూరు,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** మాజీ ముఖ్యమంత్రి వైస్సార్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భముగా ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ముండ్లమూరు మండలం, పసుపుగల్లు గ్రామంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైసిపి మండల కన్వీనర్ చింతా శ్రీనివాస రెడ్డి, పంచాయతీరాజ్ అధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి, నాలుగో వార్డ్ నెంబర్ బిజ్జం రమణారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు దుగ్గినేని రామకృష్ణ, గ్రామ అధ్యక్షుడు దారం తిరుపతి రెడ్డి, యూత్ అధ్యక్షుడు మేడగం రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమశివారెడ్డి, మోడల్ స్కూల్ మాజీ చైర్మన్ బిజ్జం సుబ్బారెడ్డి, లోకి రెడ్డి సుబ్బారెడ్డి, కైపు వెంకటేశ్వర రెడ్డి, పేరం వినోద్ రెడ్డి, మేడం చంద్రశేఖర్ రెడ్డి, కీర్తి చిన్న గురవయ్య, బాలకాసిం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండు పల్స్ పోలియో చుక్కలు జీవితాంతం రక్షణ అవుతాయి

**: మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్**



**ధర్మవరం,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** రెండు పల్స్ పోలియో చుక్కలు జీవితాంతం రక్షణ అవుతాయని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎల్సీకే పురుగులో డాక్టర్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. వచ్చిన తల్లిదండ్రులకు పల్స్ పోలియోపై అవగాహన సదస్సును కూడా నిర్వహించారు. అంతేకాకుండా అపోహలకు పోకుండా తప్పకుండా అందరూ పల్స్ పోలియోను వేయించుకోవాలని వారు తెలిపారు. ఇందులో భాగంగా వచ్చిన వారందరికీ ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు పల్స్ పోలియో చుక్కలను వేయించడం జరిగిందని వారు తెలిపారు. తల్లిదండ్రులు ఎన్ని పనులు ఉన్నా తప్పకుండా ఈ పల్స్ పోలియో చుక్కలను వేయించుకోవాలని తెలిపారు. ఇంకనూ మిగిలి ఉన్నవారికి ఈనెల 22, 23వ తేదీలలో ఇంటింటికి వచ్చి చుక్కలని వేస్తారని తెలిపారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం..

**- సిడిపిఓ లక్ష్మి, ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి**



**ధర్మవరం,ఒడిసెంబర్ 21.అక్షర టైమ్స్:-** బాల్య వివాహాలు చెట్టరీత్య నేరమని సిడిపిఓ లక్ష్మి, ఏహెచ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో బాల్యవివాహాలపై అక్కడి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, అందుకు తగిన శిక్ష కూడా ఉంటుందని తెలిపారు. బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్న విషయం తెలిసిన యెడల వెంటనే పోలీసులకు గాని, ఐ సి టి ఎస్ కు గాని తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, కళాశాల విద్యార్థులు, పోలీస్ పాల్గొన్నారు.

# మొగళ్లూరు లో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు..




**పొదలకూరు,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** పొదలకూరు మండలం మొగళ్లూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా భారీ కేక్ను కట్ చేసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిందని గుర్తుచేశారు. పేదల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలు నేటికీ ప్రజల మదిలో నిలిచాయని పేర్కొన్నారు.జగన్ నాయకత్వం రాష్ట్ర ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.కార్యక్రమం అంతా ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సిహెచ్ విజయలక్ష్మి, వైఎస్ఆర్సిపి నాయకులు రెడ్డి చర్ల అంకిరెడ్డి,ఏపూరు అంకయ్య , జి శివారెడ్డి, ఆకుల చిన గంగిరెడ్డి, యనమల శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాలను హింసించరాదు - ప్రేమను పంచాలి

**పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ**



**ధర్మవరం.డిసెంబర్21.అక్షర టైమ్స్:-** మూగజీవాలను హింసించరాదని, వాటిని కూడా భుజించడం తప్పు అని, వాటితో ప్రేమను పంచుకోవాలని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణములో శాకాహారం ముద్దు మాంసాహారం వద్దు అన్న నినాదంతో పట్టణములో పలు కూడలిలలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో దాదాపు 500 మందికి పైగా మహిళలు పురుషులు, విద్యార్థులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. కరపత్రాలను ర్యాలీలో వచ్చిన ప్రజలందరికీ కూడా పంపిణీ చేస్తూ, ర్యాలీ విషయాన్ని తెలియజేశారు. అంతేకాకుండా ధ్యానం కూడా నేటి సమాజంలో మనిషికి ఎంతో అవసరం అన్నారు. ధ్యానముతో చక్కటి ఆరోగ్యం మనశ్శాంతి లభిస్తుందని తెలిపారు. విశ్వ శక్తి ఆవాహన అనేది ధ్యానం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు పరీక్షల భయం ఒత్తిడి కూడా తగ్గిపోతుందని తెలిపారు. ఈ ధ్యానం వలన మానవ జీవితం సుఖశాంతులతో ఆనందమయం అవుతుందని తెలిపారు. ధ్యానం ద్వారా మాత్రమే జ్ఞానం వస్తుందని జ్ఞానం ద్వారా మాత్రమే మోక్షం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వందల సంఖ్యలో ప్రజలు, పిరమిడ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# మానసికంగా ఎంత దృఢంగా ఉంటే జీవితంలో సమస్యలను ఎదుర్కోవడం అంతే తేలిక

ఒత్తిడితో కూడిన జీవితంలో మానసిక ఆరోగ్యాన్ని కాపాడు కోవడం చాలా ముఖ్యం. సాధారణంగా మన బలం మన నాన్న, అమ్మ, భార్య, ప్రియుడు, నాన్న, అమ్మ లేదా మనం చేసే ఉద్యోగం అనే సమాధానాలు వస్తాయి. అయితే వాటన్నింటి కంటే మన మనసు ముఖ్యమని చాలా మందికి తెలియదు.

**చికాకు నుండి దూరంగా ఉండండి:**

మన సమాజంలో ఒక్కొక్కరికి ఒక్కో రకమైన కోరికలు, అభిరుచులు ఉంటాయి. అది ఆహారం కావచ్చు, సాంగత్యం కావచ్చు, కళ కావచ్చు, సంస్కృతి కావచ్చు. ప్రధానంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై ఇదిగో ఇదిగో అంటూ ఒత్తిడి చేస్తున్నారు. దీంతో మనసు చికాకుపడడం సహజం. దేనిపైనా మనసును ఏకాగ్రత పెట్టలేకపోతున్నారు. అందుచేత మనం ఏది కావాలంటే అది చేయగల వాతావరణాన్ని సృష్టించడం అవసరం.

**రెగ్యులర్ ధ్యానం మరియు వ్యాయామం :**

మన మనస్సును చదువు పట్ల, చేసే పని పట్ల కేంద్రీకరించాలంటే మనలో గందరగోళం, గందరగోళం, అలజడి ఉండకూడదు. చాలా సార్లు, చిన్న విషయాలకే గందరగోళం చెందడం మరియు ఆందోళనకు లోనవడం మనలో ఒక వ్యసనం. దీన్నుంచి బయటపడాలంటే మనసును దృఢంగా మార్చుకోవాలి. చిన్న చిన్న విషయాలకే కంగారు పడకండి. అటువంటి దృఢమైన మనస్సును కలిగి ఉండాలంటే, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం మరియు ధ్యానం మన దినచర్యలో భాగం కావాలి. శరీరం ఎంత క్రమశిక్షణతో ఉందో, ధ్యానం వల్ల మనలో వినయం పుడుతుంది మరియు ప్రశాంతత పుడుతుంది.

**మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి:**

చేయవలసిన పనుల జాబితా క్రమానుగతంగా ఉండనివ్వండి ఇంట్లో విద్యార్థి అయినా, ఉద్యోగి అయినా, గృహిణి అయినా అందరూ ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు రకరకాల పనుల్లో నిమగ్నమై ఉంటారు. ఈ కార్యకలాపాలు వరుసగా ఉంటే, ఎటువంటి సమస్య ఉండదు. మీరు ఒకేసారి రెండు పనులు చేయడానికి ప్రయత్నిస్తే, అది చికాకు మరియు గందరగోళాన్ని సృష్టిస్తుంది. దీనివల్ల ఏ పని విజయవంతం కాదు.పిల్లలతో ఎక్కువ సమయం గడపండి పిల్లలు దేవుడితో సమానం. పిల్లల అమాయకత్వం, నవ్వు, మాటలు వింటుంటే ఒత్తిళ్లన్నీ ఒక్కసారిగా కరిగిపోతాయి. మనసు మృదువుగా, ఉల్లాసంగా, ఆరోగ్యంగా ఉండాలంటే పిల్లలతో కొంత సమయం గడపడం అవసరం.



**డా"బి.అనితజ్యోతి,**
కౌన్సెలింగ్ సైకాలజిస్ట్
అంబవరం సెంటర్ ఫర్ సైకాలజికల్ రీసెర్చ్ అండ్ వెల్బీయింగ్ అసోసియేషన్, విజయవాడ.

# విజయవంతంగా జరిగిన హిందూ సమ్మేళనం..

**- అధ్యక్షులు గుద్దిటి రామచంద్ర**




**ధర్మవరం,డిసెంబర్21.అక్షర టైమ్స్:-**పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానములు హిందూ సమ్మేళనం కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. వేల సంఖ్యలో హిందువులందరూ కూడా పాల్గొన్నారు. ముఖ్య వక్తగా అఖిల భారతీయ సహ సంఘటన హిందూ జాగరణ మంచ్ ఉజ్జయిని దేవేంద్ర,ఈ కార్యక్రమానికి కోన కన్యాశ్రమం గౌరవాధ్యక్షులు దత్తానంతగిరి స్వామి, అయ్యప్ప సేవ సమితి గురు స్వామి విజయకుమార్, విజయలక్ష్మి హాస్పిటల్ డాక్టర్ మదన్మోహన్, విశ్వహిందూ పరిషత్ విభాగం కార్యవాహ పులిచర్ల వేణుగోపాల్, ఇస్కాన్ సంస్థ ప్రతినిధి మాధవదాస్ ప్రభు, రాష్ట్ర బీసీ మహిళ సంఘం అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ, పాల్గొన్నారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ భారతదేశము వేద భూమి అని కర్మభూమి అని పుణ్యభూమి అని పవిత్ర భూమి అని తెలిపారు. నేడు మన దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉంది అని తెలిపారు. సృష్టిలో ఉన్న అన్ని జీవరాసులు సుఖంగా ఉండాలని ప్రార్థన చేసేదే హిందువే అని తెలిపారు. హిందూ సమాజాన్ని సంఘటితం చేసి, హిందుత్వ పునాదిపై మన దేశం శక్తివంతంగా సమృద్ధిమైనా ఆధ్యాత్మిక ప్రేయరిత సంఘటిత దేశంగా నిలవడం జరుగుతోందని తెలిపారు. రాష్ట్రీయ స్వయంసేవకు సంఘ్ 100 సంవత్సరాల ప్రయాణంలో గణనీయమైన విజయం సాధించిందని తెలిపారు. సమాజం పట్ల ఆత్మీయ భావనతో ,సానుకూలంగా, ప్రక్రియంగా ఉన్న అనంతమైన సజ్జన శక్తిని సంఘటిత రూపంలో, సమాజ పరివర్తనలో మన అందరి భాగస్వామ్యం కావాలని తెలిపారు. మనమందరము కలిసి 2047 సంవత్సరం నాటికి భారతదేశం విశ్వగురు స్థానం సాధించే సంకల్పం కోసమే ఈ హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా యోగ ప్రదర్శన కూడా నిర్వహిస్తూ యోగా వలన కలుగు ప్రయోజనాలు కూడా నిర్వాహకులు వివరించారు. కోలాటం, కరాటే ,నాటకము లాంటివి అందరినీ ఆకట్టుకున్నాయి. కుటుంబ విలువలు సామాజిక, సమరసత, పర్యావరణం, స్వదేశీ, రాజ్యాంగ విలువలు గూర్చి పూర్తి దశలో ప్రధాన వక్తలు మాట్లాడారు. ఈ సమ్మేళనంలో వేల కొలది ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

# జోనల్ లెవల్ అబాకస్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన గాయత్రి స్కూల్ విద్యార్థి..




**పొదలకూరు,డిసెంబర్21.అక్షర టైమ్స్:-**నెల్లూరులో ఆదివారం జరిగిన జోనల్ లెవెల్ అబాకస్ పోటీల్లో జూనియర్స్ విభాగం లో పొదలకూరు పట్టణంలోని శ్రీ గాయత్రి స్కూల్ విద్యార్థి ప్రథమ స్థానం సాధించాడు. ఈ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న బి.భాను ప్రకాష్ ఈ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. విశ్వం ఎడ్యు టెక్ వారు నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ స్కూల్స్ నుండి 600 మంది చిన్నారులు పాల్గొన్నారు. కాగా భాను ప్రకాష్ అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచి కప్ తో పాటు సర్టిఫికెట్ అందుకున్నాడు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవలే తమ స్కూల్ విద్యార్థి మార్షల్ ఆర్ట్స్ లో రాష్ట్ర స్థాయిలో రాణించగా, ఇప్పుడు అబాకస్ జోనల్ లెవల్ పోటీల్లో మా స్కూల్ చిన్నారి ఫస్ట్ రావడం గర్వంగా ఉందన్నారు. తమ స్కూల్ విద్యార్థులు చదువుతో పాటు, ఆటపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటారన్నారు. అనంతరం భాను ప్రకాష్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రబాబు, ఉపాధ్యాయులు, విశ్వం ఎడ్యు టెక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పుట్టినరోజును ఘనంగా జరిపిన ముదిగుబ్బ వైఎస్సార్సీపీ నాయకులు




**ముదిగుబ్బ,డిసెంబర్21.అక్షర టైమ్స్:-**సత్యసాయి జిల్లా,ముదిగుబ్బ మండల కేంద్రం లో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వైఎస్సార్సీపీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని నాలుగు కూడలి వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం సమీపంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి ఇందుకూరు నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల కోసం చేసిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. అలాగే రాళ్ల అనంతపురానికి చెందిన యోగానంద రెడ్డి, యశ్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో కూడా పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని ఈ సందర్భంగా నాయకులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి ఇందుకూరు నారాయణ రెడ్డితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్యంతో, దీర్ఘాయుష్షుతో ఉండాలని, మళ్లీ ప్రజాసేవకు నాయకత్వం వహించాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు.

# పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

**- జిల్లా మలేరియా అధికారి హుస్సేనమ్మ**




**పొదలకూరు,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** పోలియో రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని జిల్లా మలేరియా అధికారి హుస్సేనమ్మ పిలుపునిచ్చారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం నెల్లూరు జిల్లా పొదలకూరు పంచాయతీ బస్టాండ్లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు ఆమె స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం మాట్లాడుతూ, పోలియో వంటి వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలను పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలని సూచించారు.ప్రభుత్వం పోలియో నిర్మూలనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ఇందుకోసం వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామగ్రామాన తిరుగుతూ అవగాహన కల్పిస్తూ సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రజలు కూడా వైద్య సిబ్బందికి సహకరించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి భాగస్వాములవ్వాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో పొదలకూరు మండల వైద్యాధికారులు నరసింహారావు, కిరణ్ రిషిత, శ్రీ కావ్య, స్రవంతి, సబ్ యూనిట్ అధికారి ఆంజనేయ వర్మ, ఆరోగ్య విస్తరణాధికారి రవికుమార్తో పాటు పలువురు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొదలకూరులో ఘనంగా మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు..




**పొదలకూరు,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** పొదలకూరు పట్టణంలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని భారీ కేక్ను కట్ చేసి పరస్పరం పంచుకున్నారు. జగన్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాల రూపంలో జరుపుకోవాలనే ఉద్దేశంతో అనంతరం పట్టణంలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించిన వైయస్సార్సీపీ నాయకులు అక్కడ నివసిస్తున్న వృద్ధులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులతో కొంతసేపు మమేకమై వారి క్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు.మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైయస్సార్సీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత సూచనల మేరకు ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు మండల నాయకులు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పాలన, ప్రజాహిత కార్యక్రమాలను ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు.ఈ వేడుకల్లో వైయస్సార్సీపీ మండల నాయకులు కోనం చిన బ్రహ్మయ్య,బచ్చల సురేష్ కుమార్ రెడ్డి, షేక్ అంజాద్, పెదమల్లు రమణారెడ్డి, ఆకుల గంగిరెడ్డి, యనమల శ్రీనివాసుల రెడ్డి, మద్దిరెడ్డి రమణారెడ్డి, రావుల ఇంద్రసేనా గౌడ్, పముజుల శంకరయ్య,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

# క్రీడల్లో గెలుపు,ఓటమిలు సహజం

మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు



**ధర్మవరం,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** క్రీడల్లో గెలుపు ఓటేములు సహజమని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం ప్రకారం శ్రీ సత్యసాయి జిల్లాస్థాయి ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల క్రీడా పోటీలు ధర్మవరం మండల విద్యాశాఖ అధికారులు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి ఆధ్వర్యంలో సత్య కుమార్ యాదవ్ ప్రతినిధి అయిన హరీష్ బాబు ఆర్డిటి గ్రౌండ్ ధర్మవరంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ హరీష్ బాబు మాట్లాడుతూ.. గెలుపు ఓటమిలో సహజంగా ప్లేయర్స్ తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా మంత్రి తరపున అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్రస్థాయిలో పోవు టీం కి శుభాకాంక్షలు తెలియజేశారు. సత్య కుమార్ యాదవ్ తరపున మీకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు . అనంతరం ఎంఈఓ గోపాల్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులందరూ విద్యలో భాగంగా ఆటలు కూడా ఉండాలని విద్యార్థులు ఆటను స్పోర్ట్స్ గా ఆడి విద్యార్థులకు నేర్పించాలని, ఉపాధ్యాయులను కూడా మానసిక ఆనందాన్ని కలిగించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ లక్ష్మీనారాయణ , ధర్మారం మండల కోఆర్డినేటర్ స్వరూప , రమేష్ నాగరాజు పాల్గొన్నారు. ముఖ్యంగా శ్రీ సత్యసాయి జిల్లాలోని పెనుగొండ కదిరి పుట్టపర్తి ధర్మవరం డివిజన్ నుండి నాలుగు టీంలు పాల్గొన్నాయి 4 టీం లో ధర్మవరం కదిరి టీం ఫైనల్ కి చేరుకున్నాయి అని తెలిపారు. వీరిలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ధర్మారం టీం నుండి వెంకటేష్ నాయక్, కదిరి టీం నుండి ఆనంద నాయక్ గెలుచుకున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకరించిన అందరికీ కూడా ఎంఈఓ గోపాల్ నాయక్ జిల్లా విద్యాశాఖ అధికారి తరపు న ధన్యవాదాలు తెలియజేశారు.

# జన హృదయ నేత జగన్

- వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు




**శంఖవరం/ప్రత్తిపాడు,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** సకల వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన నాయకుడిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జనం గుండెల్లో నిలిచిపోయారని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ఒమ్మంగి గ్రామం లో మండల కన్వీనర్ రామిశెట్టి నాని ఆధ్వర్యంలో సర్పంచ్ తుమ్మల భవాని అధ్యక్షతన ఏర్పాటు చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ముద్రగడ గిరిబాబు పాల్గొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగన్ జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొప్పన గంగారావు,ఎంపీటీసీ సాధనాల అప్పారావు, ఉప సర్పంచ్ కొప్పన వెంకన్నబాబు, షేక్ ఇస్మాయిల్, పలివెల సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా




**శంఖవరం,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో ప్రత్తిపాడు మండలంలోని పెద శంకర్లపూడి మరియు ప్రత్తిపాడు గ్రామాలలో నిర్వహించిన పల్స్ పోలియో డ్రాప్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్య ప్రభ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల చిన్నారులకు వైద్య సిబ్బందితో కలిసి స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ, చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని అన్నారు. పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రభుత్వంతో పాటు తల్లిదండ్రులు, ప్రజలు అందరూ బాధ్యతగా భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది కృషిని ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు




**శంఖవరం, డిసెంబర్ 21.అక్షర టైమ్స్:-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో ధర్మవరం గ్రామంలో మురళిరాజు నివాసం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కేకు కట్టింగ్ ఏర్పాటు చేసి 250 మంది నిరుపేదలకు పట్టువస్త్రాలు పంపిణీ చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు & నరసాపురం పార్లమెంటు పరిశీలకులు& ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఎంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలోఎంపీటీసీలు, సర్పంచులు వైస్ సర్పంచులు,వైస్సార్సీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న దాతృత్వాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

: ఏపూరి శ్రీనివాసరావు



**శంఖవరం/ప్రత్తిపాడు,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** చిన్న శంకర్ల పూడి గ్రామంలో సగర్ల స్మశాన వాటిక అభివృద్ధి పనులకు గ్రామానికి చెందిన గజ్జల చిన్న వెంకన్న నియోజకవర్గ బీసీ ఐక్య సంఘర్షణ సమితి కన్వీనర్ ఏపూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 50,000 రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఏపూరి శ్రీను మాట్లాడుతూ గ్రామంలో స్మశాన వాటిక అభివృద్ధి కార్యక్రమానికి 50,000 విరాళాన్ని అందజేసిన వెంకన్నను దాతృత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజసేవలో ముందుండాలన్నారు. చిన్న వెంకన్నను ఏపూరి శ్రీను అభినందించారు. గ్రామంలో కొన్ని దశాబ్దాల కాలం నుండి స్మశాన వాటిక లేకపోవడంతో గ్రామంలో స్మశాన వాటిక ను గ్రామంలో నిర్మించాలని సగర సంఘస్తులు ముందుకు రావడంతో స్మశాన వాటిక కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో చనిబోయిన నాగేశ్వరరావు, ఏపూరి రాంబాబు, తంగెళ్ల నాగరాజు, బద్దేటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ముదిగుబ్బ బస్సు సెంటర్‌లో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం



**ముదిగుబ్బ,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండల కేంద్రంలోని బస్సు సెంటర్‌లో నేడు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ), భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదినారాయణ యాదవ్ చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించడంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి తల్లితండ్రి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని, ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారులను తీసుకొచ్చిన తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా పాల్గొని పోలియో చుక్కలు వేయించారు. ముదిగుబ్బ మండలంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని శాతం శాతం విజయవంతం చేయాలనే లక్ష్యంతో ఆరోగ్య శాఖ సిబ్బంది ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రజల సహకారంతోనే ఈ కార్యక్రమం పూర్తి స్థాయిలో సఫలమవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నల్లచెరువులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు ఘనంగా




**కదిరి,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** నల్లచెరువుమండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి, వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు అపార ఉత్సాహంతో ఘనంగా జరిగాయి. మండల వైసీపీ పార్టీ కన్వీనర్ మండెం రవికుమార్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ మరియు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏ. దశరథ్ రామయ్య నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతం చేయబడింది.ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న యస్ఆర్‌కాంగ్రెస్ వ్యవస్థాపకుడు వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు అర్పించి, మాజీ ముఖ్యమంత్రి జగన్ కి నివాళులు అర్పించారు. మండల వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని, జగన్ సేవలను గుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో మాట్లాడిన మండల కన్వీనర్ మండెం రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ, "జగన్ ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల మనసులో ఉన్నాయి. అమ్మ ఒడి, రైతు భరోసా, వైఎస్ఆర్ చైతన్య యోజనలు లాంటి పథకాల ద్వారా పేదలకు న్యాయం చేశారు. మేము జగన్ ఆదర్శాలను అనుసరిస్తూ మండలంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం" అని అన్నారు.మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏ. దశరథ రామయ్య నాయుడు ప్రసంగిస్తూ, "జగన్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలా అభివృద్ధి జరిగింది అని కోవిడ్ సమయంలో ప్రజలకు ఆశ్రయం, ఆహారం అందించిన ఏకైక నాయకుడు. ఇలాంటి నాయకుడి జన్మదినాన్ని ఘనంగా జరుపుకోవడం మా గొప్పతనం" అంటూ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో నల్లచెరువు సర్పంచ్ బి.. పంచ రత్నమ్మ,సర్పంచ్ యుసూఫ్,తవలం మర్రి సర్పంచ్ యం. కృష్ణారెడ్డి, యం. అగ్రహారం సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి, ఎంపీటీసీలు, నాయకులు నర్సింహా రెడ్డి, వై. శ్రీధర్ రెడ్డి, వెంకట రెడ్డి, కల్లిపల్లి శ్రీనివాసులు, రఫీ, బాబు రెడ్డి, దోడ్డెప్ప, నజీర్ రమణారెడ్డి,వార్డు మెంబర్లు,గ్రామ కన్వీనర్లు, నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులకు - రెండు చుక్కలు రక్షణ : కవచం పితాని



**కాకినాడ,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** నేటి బాలలే రేపటి పౌరులు వీరిని పోలియో మహమ్మారి నుండి రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందని, ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జనసేన నాయకులు మాజీ ఎంపిటిసి పితాని వెంకటరాము ఆదివారం కాకినాడ రూరల్ మండల పరిధిలోని తూరంగి గ్రామంలో గ్రామపంచాయతీలో పబ్లిక్ హెల్త్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయుట జరిగినది. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ ఒకప్పుడు పోలియో పట్ల సరైన అవగాహన లేకపోవడం వల్ల ఎందరో చిన్నారులు ఈ వ్యాధి బారిన పడి జీవితాంతం అంగవైకల్యంతో నరకయాతన అనుభవించారని గతంలో పడిన ఆ ఇబ్బందులు పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పోలియో నిర్మూలనను ఒక నిరంతర యజ్ఞంలా కొనసాగిస్తున్నాయని వైద్యారోగ్య సిబ్బంది, ఏ.ఎన్.ఎం. లు, ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చేస్తున్న కృషి అభినందనీయం .ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలియో రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న ఈ పోరాటంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ,చిన్నపాటి నిర్లక్ష్యం ఒక బిడ్డ జీవితాన్ని చీకటిమయం చేస్తుందని, అందుకే ప్రతి ఇంట్లో ఉన్న చిన్నారికి చుక్కల మందు వేయించి రక్షణ కవచం కల్పించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి పి. నాగఫణి బాబు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది డి మేరీ రత్నం (ఎఎన్ఎం), వి. గోవర్ధన(ఆశ) ఎన్. వెంకటలక్ష్మి(ఆశ), యు .బాలజ్యోతి (ఎడబ్ల్యూడబ్ల్యూ) ల్యూ ఎ.ఆదిలక్ష్మి (ఎడబ్ల్యూడబ్ల్యూ) పంచాయతీ బిల్ కలెక్టర్ తేజ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వైన్ షాప్ నుంచి బెల్ట్ షాపులకు మద్యం సరఫరా

- వైన్ షాపులో దొరకని బ్రాండ్లు బెల్ట్ షాప్ లో దొరుకుతాయి
- ప్రతి గ్రామానికి ఆటోలో సరఫరా
- పట్టించుకోని సంబంధిత అధికారులు





**కుక్కునూరు,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** కుక్కునూరు మండలం ఉప్పేరు వైన్ షాప్ నుండి బెల్టు షాపులకు ఆటోలో మద్యాన్ని సరఫరా చేస్తున్న వైన్ షాపుల యజమాన్యం. ప్రతి సీసాపై ఎమ్మార్పీ ధరల కంటే 10 రూపాయలు ఎక్కువ చేసి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. వైన్ షాపు యజమానులు ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వైన్ షాపులకు మద్యం సేవించడానికి వారికి వచ్చిన వారికి కావలసినటువంటి కింగ్ఫిషర్ బీర్లు, మ్యాన్షన్ హౌస్ కోటర్లు, ఐ బి కోటర్లు,చీప్ లిక్కర్లు వైన్ షాప్ లో దొరకడం లేదు. వైన్ షాప్ యజమాన్యం ఈ యొక్క బ్రాండ్లను బెల్ట్ షాపులకు ఎంఆర్పి కంటే 10రూపాయలు ఎక్కువగా తీసుకుంటూ బెల్ట్ షాపులకు ఇస్తున్నారు ఈ బ్రాండ్లు తాగడానికి వచ్చిన వారు యజమాన్యంపై మరియు అధికారులు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ బ్రాండ్లు బెల్ట్ షాపుల్లో ఎక్కువగా దొరకటం వల్ల మందుబాబులు బెల్ట్ షాపులకు వెళుతూ ఉండడంతో బెల్టు షాపులో ఈ బ్రాండ్లకు ఎమ్మార్పీ కంటే 30 నుండి 50 వరకు ఎక్కువ చేసి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఏడ పడితే ఆడ తాగినోళ్లకు తగినంత గ్రామాల్లో మందు మస్తుగా దొరుకుతుంది. ఏ ఊరిలో చూసినా, ఏ సందులో చూసినా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి పొద్దు మాపూ తేడా లేకుండా గ్రామాల్లోని మద్యం లభిస్తూ ఉండటంతో యువకుల నుంచి వృద్ధుల వరకు మద్యానికి బానిసై ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. గ్రామాల్లో జనలు తిప్పలు పడుతున్న సంబంధిత అధికారులు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తూ వైన్ షాప్ నిర్వాహకులతో కలిసి లిక్కర్ ఆదాయం పెంచడం కోసమే బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో కిరాణా ,చికెన్ షాపులు మాటున మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి గ్రామాల్లోని కిరాణా షాపుల్లోనూ కావలసిన లిక్కర్ బ్రాండ్లు దొరుకుతున్నాయి కొన్నిచోట్ల తాగినోళ్లు ఫోను కొట్టడం ఆలస్యం బెల్ట్ షాపుల నుంచే డోర్ డెలివరీలు అందుతున్నాయి గ్రామాల్లోని బెల్టు షాపుల్లో 24 గంటలు మద్యం లభిస్తూ ఉండటంతో మద్యం తాగి జనాలు పడిపోతున్న తాగిన మత్తులో గొడవలు జరుగుతున్న బెల్ట్ షాప్ నిర్వాహకులు మాత్రం బెల్ట్ షాపులను బంద్ చేయడం లేదు గ్రామ గ్రామంలో 24 గంటలు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని ఎక్సైజ్ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన కన్నెత్తి చూడడం లేదని పలువురు యువకులు వృద్ధులు గొడవలు పడుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు అని కొందరు బాహాటంగానే ఆరోపిస్తున్నారు.

**బెల్ట్ షాపులకు లక్ష రూపాయల ఆదాయం**

మండల పరిధిలోని గ్రామాల్లో యువకుల నుంచి వృద్ధుల వరకు రాత్రింబవళ్లు బెల్ట్ షాపులు కాడికి వచ్చి తాగుతుంటారు గిరాకీ ఎక్కువ ఉండటంతో ఒక గ్రామంలో మూడు నుంచి నాలుగు వరకు బెల్ట్ షాపులు వెలసినాయి. రోడ్డు పక్కన రేకులు పర్దాలు కట్టి ఎక్కడికక్కడ సిట్టింగ్ నిర్వహిస్తున్నారు కిరాణా షాపుల్లోనూ కూల్ డ్రింక్ షాపుల్లోనూ కావాల్సిన లిక్కర్ బాటిల్ అమ్ముతున్నారు గ్రామాల్లోని ఒక్కొక్క షాపులు నెలకు తక్కువలో తక్కువ లక్షలకు పైగా లిక్కరు అమ్మకాలు జరుగుతున్నాయి అంటే ఏ స్థాయిలో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.

**ఇక్కడ లిక్కర్ డోర్ డెలివరీ**

మండలంలోని వైన్ షాప్ నిర్వాహకులు మందు బాటిల్స్ ను బెల్టు షాపులకు డోర్ డెలివరీ చేస్తున్నారు. ఫోన్లో ఆర్డర్ ఇస్తే చాలు గ్రామాల్లో ఎక్కడికైనా వాహనాలతో మద్యం డెలివరీ చేస్తున్నారు. బెల్టు షాపు నిర్వాహకులు బ్రాండ్లను బట్టి 30 నుంచి 50 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు బెల్ట్ షాపుల్లో మద్యంతో పాటు స్టఫ్ కూడా సప్లై చేస్తున్నారు. మండలంలో రెండు వైన్ షాపులు ఉండగా వాటి పరిధిలోని వందకు పైనే బెల్ట్ షాపులు రన్ అవుతున్నాయి.

# ప్రైవేటు పాఠశాలల మరియు కళాశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి



**నిజామాబాద్,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** బోధన్ పట్టణంలో గల మాతృశ్రీ విద్యాసంస్థల అధినేత శ్రీగిరి దిగంబర రావు మృతికి ప్రైవేట్ కళాశాలలు మరియు పాఠశాలల యాజమాన్యలు శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.వారు తమని వదిలి అనంతల లోకాలకు వెళ్లడం జరిగింది. వారి మరణం బోధన్ విద్యావ్యవస్థకు తీరనిలోటు. వారి మరణాన్ని పురస్కరించుకొని ఈరోజు అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించడం జరిగిందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన మస్జీద్ ప్రారంభం

- "గొప్ప ధార్మిక సభ" గోడ పత్రిక ఆవిష్కరణ



**బోనకల్,డిశంబర్21.అక్షర టైమ్స్:-** ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ముష్టికుంట్ల గ్రామంలో కొత్తగా నిర్మించిన మసీద్ ప్రారంభోత్సవ సందర్భంగా గొప్ప ధార్మిక సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ ఆదివారం జానకిపురం గ్రామం లో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా గోడపత్రిక మరియు కరపత్రికలను ఆవిష్కరణ చేశారు. ఈ ధార్మిక సభకు ముఖ్య అతిథులుగా మహారాష్ట్ర నుండి శేకుల్ హదీస్ జామియా ఇస్లామీయ ఇషాఅతుల్ ఉలూమ్ హజరత్ మౌలానా రిజ్వానుద్దీన్ సాహెబ్ మారుఫి,తెలుగు ప్రసంగీకులు హజరత్ మౌలానా అబ్దుల్ ముస్తఆన్ సాహెబ్ వస్తున్నట్లు తెలిపారు. ఈ సభను పూర్తిస్థాయిలో విజయవంతం చేయుటకు మండలం నుంచి ముస్లిం ప్రజానీకశీ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ గౌసుద్దీన్, మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ పాషా, సెంట్రల్ కమిటీ సభ్యులు షేక్ జానీ మియా, మండల కో- ఇన్చార్జి సయ్యద్ మాధార్ సాహెబ్ , ఖాసిం,అన్ని మసీదుల మజీద్ కమిటీ ల అధ్యక్షులు, కమిటీ సభ్యులు ,మత పెద్దలు పాల్గొన్నారు.

# బోధన్‌లో బంగారు దుకాణాలలో దొంగల బీభత్సం





**నిజామాబాద్,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బోధన్ పట్టణంలో శనివారం అర్ధరాత్రి తర్వాత జరిగిన భారీ చోరీ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రెండు బంగారువెండి దుకాణాలను గుర్తుతెలియని దొంగలు లక్ష్యంగా చేసుకున్నారు. షట్టర్ల తాళాలు పగులగొట్టి, సీసీ కెమెరాలను పక్కకు మళ్లించి దుకాణాల్లోకి ప్రవేశించిన దొంగలు భారీగా ఆభరణాలు, నగదును ఎత్తుకెళ్లారు. నూతన ప్రగతి షాప్‌లో 4 తులాల బంగారం, 6 కిలోల వెండి, రూ.20 వేల నగదు, శివ గోల్డ్ షాప్‌లో 30 తులాల బంగారం, 10 కిలోల వెండి, రూ.80 వేల నగదు దొంగిలించినట్లు యజమానులు తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్‌లో మాస్కులు, గ్లౌజులతో నలుగురు దొంగలు రెండు బైకులపై వచ్చినట్లు కనిపిస్తోంది. కఠిన పెట్రోలింగ్ ఉన్నప్పటికీ చోరీ జరగడం భద్రతపై సందేహాలు కలిగిస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుల అరెస్టుతో పాటు రాత్రి గస్తీని పెంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# చికెన్ తిన్న తర్వాత ఇవి అసలే తినొద్దు!



**చాలామంది చికెన్ ను ఇష్టంగా తింటారు.** ఇక విపరీతంగా ఎప్పుడు పడితే అప్పుడు చికెన్ తినే వాళ్ళు కూడా ఉన్నారు అంటే ఆశ్చర్యపోనవసరం లేదు. ఆదివారం వచ్చిందంటే కోడి మాంసాన్ని ఒక పట్టు పట్టాల్సిందే అటువంటివారు చికెన్ తో పాటు తినకూడని కొన్ని ఆహారాల గురించి కచ్చితంగా తెలుసుకోవాలి. చికెన్ తో ఇవి తీసుకోకండి

**చికెన్ లేదా నాన్ వెజ్ ఏదైనా తిన్న తర్వాత పొరపాటున కూడా పాలు తాగకూడదు.** పాలు చికెను కలిపి తీసుకుంటే శరీరంలో టాక్సిన్స్ ఏర్పడి మన జీర్ణ ప్రక్రియ దెబ్బతింటుంది. అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం, అల్సర్లు, మలబద్ధకం, చర్మ సమస్యలు కడుపు సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది.

చికెన్ తో పెరుగు తింటున్నారా?

చాలామంది చికెన్ తో పాటు పెరుగును కలుపుకొని తింటూ ఉంటారు. పొరపాటున కూడా చికెన్ తో పెరుగు తినకూడదు . ఇలా చేసిన జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. ఇక బిర్యానీలో కూడా పెరుగు కలుపుకుని తినేవారు చాలామంది ఉన్నారు. చికెన్ తో పాటు బిర్యానీలో పెరుగు కలుపుకుని తింటే ఆ తర్వాత జీర్ణం కాక ఇబ్బంది పడాల్సి వస్తుంది.

**పండ్ల రసాలు, కూల్ డ్రింక్స్ తాగుతున్నారా?**

చికెన్ తిన్న తర్వాత చాలామంది పండ్లరసాలను, కూల్ డ్రింక్స్ ను తాగుతారు. అయితే అది ఏమాత్రం మంచిది కాదు. చికెన్ తిన్న తర్వాత పండ్ల రసాలు తాగడం వల్ల గ్యాస్ సమస్యలు వస్తాయి. జీర్ణక్రియ మందగిస్తుంది. అందుకే చికెన్ తర్వాత పండ్ల రసాల జోలికి, కూల్ డ్రింక్స్ జోలికి వెళ్లకుండా ఉంటేనే మంచిది.

**చికెన్ తిన్నాక ఆలు గడ్డలు తింటున్నారా?**

చాలామంది చికెన్ తిన్న తర్వాత తెలిసో తెలియకో బంగాళదుంపలను తింటే కూడా ఇబ్బంది ఏర్పడుతుంది.

**చికెన్ తిన్న తర్వాత ఆలుగడ్డలను పొరపాటున కూడా తినకూడదు.** బంగాళదుంపల్లో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. చికెన్ తిన్న తర్వాత బంగాళదుంప తింటే అజీర్తి సమస్యలు వస్తాయి.

చికెన్ తిన్నాక తేనే తీసుకుంటున్నారా?

**ఇక చికెన్ తిన్న తర్వాత తేనె తీసుకోవడం కూడా మంచిది కాదు** చికెన్ తిన్నాక తేనె తీసుకుంటే కూడా అది జీర్ణ వ్యవస్థను దెబ్బ తీస్తుంది. చికెన్ తో పాటు తేనె తీసుకోవటం ఏ మాత్రం మంచిది కాదు. చికెన్ తినేవాళ్ళు మరీ అతిగా చికెన్ తిన్నా డేంజర్.

ఈ కథనం వైద్య నిపుణుల సలహాలు, ఇంటర్నెట్ లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా రూపొందించబడినది. దీనిని ధ్రువీకరించలేదు.

# మీరు ఈ కూరగాయల నీటిని తాగితే, కొవ్వు కాలేయ సమస్య నుండి బయటపడండిబీ తీవ్రమైన సమస్యలను కూడా పరిష్కరిస్తుంది !



**ఫ్యాటీ లివర్‌కు పాలకూర నీరు ఎలా పని చేస్తుంది?:** ఫ్యాటీ లివర్ అనేది ప్రస్తుత రోజుల్లో చాలా మంది ఎదుర్కొంటున్న సమస్య. కొవ్వు లిపిడ్లు దాని రోగులలో కాలేయంలో పేరుకుపోతాయి మరియు తరువాత కాలేయ పనితీరును నెమ్మదిస్తుంది.

**ఊబకాయం మరియు మధుమేహంతో బాధపడుతున్న రోగులు ఈ సమస్యకు ఎక్కువగా గురవుతారు.** ఆయిల్, ఫ్రక్టోజ్ మరియు క్యాలరీలు అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఫ్యాటీ లివర్‌కు దారి తీస్తుంది.

అటువంటి పరిస్థితిలో దానిని నియంత్రించడం మీ ఇష్టం జీవనశైలి మెరుగుపరచాలి మరియు ఆహారం కూడా మార్చాలి. పచ్చి కూరగాయలు, ముఖ్యంగా పాలకూరను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా దీన్ని నియంత్రించుకోవచ్చు. నిజానికి పాలకూర నీళ్లలో ప్రొటీన్లతో పాటు ఐరన్, విటమిన్ ఎ ఉంటాయి. అంతేకాకుండా ఇది క్లెన్సర్‌గా కూడా పనిచేస్తుంది మరియు దాని భేదిమందు లక్షణాల వల్ల అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది. కాబట్టి కాలేయానికి పాలకూర నీటిని తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకోండి.

**కొవ్వు కాలేయానికి పాలకూర నీరు ఎలా పని చేస్తుంది?**

కాలేయంలో నిల్వ ఉన్న కొవ్వును కరిగించడానికి పాలకూర నీరు సహాయపడుతుంది. ఇది మీ కాలేయం యొక్క పనితీరును వేగవంతం చేస్తుంది, ఇది శరీరం యొక్క మిగిలిన విధులను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. నిజానికి పాలకూర నీరు కాలేయ కణాలలోకి వెళ్లి వాటిని బయటకు పంపుతుంది. అప్పుడు దాని వేడి కొవ్వు లిపిడ్లను కరిగించడంలో సహాయపడుతుంది. ఈ విధంగా ఇది కాలేయ నిర్విషీకరణ ఏజెంట్‌గా పనిచేస్తుంది.

**పాలకూర నీరు ఎలా తాగాలి?**

కొవ్వు కాలేయం కోసం పాలకూర నీరు త్రాగడానికి సరైన మార్గం బచ్చలికూర నీటిని తీసుకొని దానికి కొద్దిగా నల్ల ఉప్పు కలపడం. తర్వాత కొద్దిగా మరిగించి ఈ నీటిని తాగాలి. ఈ నీటిని వేడి చేసిన తర్వాతే తాగాలి. అప్పుడే అది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ నీటిని ఉదయం ఖాళీ కడుపుతో త్రాగాలి. ఎందుకంటే ఈ సమయంలో ఇది మరింత ప్రభావవంతంగా ఉంటుంది.

**ఈ సమస్యలను తగ్గిస్తుంది**

పాలకూర నీరు మీ పొట్టకు చాలా మేలు చేస్తుంది. మలబద్ధకం మరియు ప్రేగు సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తహీనతను నిరోధించే ఐరన్ మరియు కంటి చూపును మెరుగుపరిచే విటమిన్ ఎ కూడా ఇందులో ఉంటుంది.

# మీ శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గినప్పుడు తరుచుగా ఇలాంటి జబ్బులు వస్తాయి..



**ఎల్లప్పుడు కూడా అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటారు.** అయితే మనము ఎంత ఆరోగ్యంగా ఉన్నామనేది మన రోగనిరోధక శక్తి పైన ఆధారపడి ఉంటుంది. రోగనిరోధక శక్తి వల్ల వ్యాధులతో పోరాడే సామర్థ్యం పెరుగుతుంది.

అయితే కొంతమందిలో తరచుగా కొన్ని రకాలైనటువంటి జబ్బులు వస్తూ ఉంటాయి. ముఖ్యంగా జలుబు దగ్గు జ్వరం వంటివి తరచుగా ఇబ్బంది పెడుతూ ఉంటాయి. అయితే ఇవి రాకుండా ఉండడానికి రోగనిరోధక వ్యవస్థ మన్నే రక్షిస్తూ ఉంటుంది. **కొన్నిసార్లు రోగినిరోధక శక్తి చాలా తీవ్రమైన వ్యాధులతో కూడా పోరాడడానికి మనకు సహాయపడుతుంది.**

అయితే వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉందని తెలుసుకోవడానికి ముందుగా మన శరీరంలో ఎటువంటి సంకేతాలు వస్తాయో తెలుసుకుందాం..

జలుబు దగ్గు- చాలామందిలో తరచుగా జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తూ ఉంటాయి. అవి నయం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. దీనివల్ల మన రోగనిరోధక శక్తి బలహీ ఉందని చెప్పడానికి ఇది ఒక సంకేతం.

కొంతమందిలో సంవత్సరానికి 3 నుండి 4 సార్లు జలుబు దగ్గు వస్తున్నట్లయితే అది రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉందని చెప్పే తీవ్రమైన అనారోగ్య సమస్యగా మనము పరిగణించవచ్చు. గాయాలు త్వరగా మానవు- తక్కువగా ఉన్న వారిలో ఏదైనా గాయమైనప్పుడు అది మానడానికి చాలా సమయం పడుతుంది. అటువంటి అప్పుడు వీరిలో రోగనీరోధక శక్తి బలహీనంగా ఉందని చెప్పవచ్చు..

**మహిళల్లో అవాంఛిత రోమాలు రావడానికి కారణాలేంటి తెలుసుకుందాం.**

తరచుగా ఇన్ఫెక్షన్లు- రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నప్పుడు చిన్న చిన్న ఇన్ఫెక్షన్లు కూడా ఇబ్బంది పడుతూ ఉంటాయి.

ముఖ్యంగా వాతావరణంలో ఏ చిన్న మార్పు వచ్చినప్పుడు కూడా వీరిలో అనేక రకాలైనటువంటి ఇన్ఫెక్షన్లు వస్తాయి. ముఖ్యంగా చెవి ఇన్ఫెక్షన్, సైనస్ ఇన్ఫెక్షన్ ,యూరిన్ ఇన్ఫెక్షన్ల వంటి రకరకాల ఇన్ఫెక్షన్లు తరచుగా వీరిని ఇబ్బంది పెడుతూ ఉంటాయి.. బలహీనత- కొన్నిసార్లు మనకు ఆహారం బాగా తిన్నప్పటి కూడా ఎటువంటి అనారోగ్య సమస్యలు లేనప్పుడు కూడా బలహీనంగా ఉంటారు. విశ్రాంతి తీసుకున్నప్పటికీ కూడా ఎక్కువగా అలసట బలహీనతగా అనిపిస్తుంది.

**అటువంటి అప్పుడు వారిలో రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉందని చెప్పడానికి సంకేతం.** రోగనిరోధక శక్తిని పెంచుకోవడం ఎలా- మనం అనేక రకాల జబ్బుల నుండి ఇన్ఫెక్షన్ల నుండి కాపాడడానికి రోగ నిరోధక వ్యవస్థను పెంచుకోవడం చాలా ముఖ్యం. దీనికోసం మనం పోషకాహారాన్ని తీసుకోవాలి ఇందులో కూంగాయలు పండ్లు పాల ఉత్పత్తులు ఉండేలా చూసుకోవాలి. శరీరానికి తగినంత విశ్రాంతిని ఇవ్వాలి ముఖ్యంగా వ్యాయామం కూడా చాలా అవసరం విటమిన్ సి తీసుకోవడం వల్ల కూడా రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

**ధూమపానం మద్యపానం వంటివి కూడా మానివేయడం వల్ల రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది.** పైన పేర్కొన్న సమాచారం వైద్య సలహా కాదు. పై సమాచారానికి ఎలాంటి శాస్త్రీ య రుజువులు లేవు. ఈ సమాచారాన్ని లేటెస్ట్ లీ ధృవీకరించడం లేదు. మీకు ఏదైనా అనారోగ్యం తలెత్తితే వెంటనే సర్టిఫైడ్ డాక్టర్ ను సంప్రదించండి

# రోగాలన్నీ మటుమాయం చేసే పవరున్న చెట్టు.. సంపూర్ణ ఆరోగ్య ప్రదాయిని



**దీన్ని మారేడు అంటారు. ఇది నీటిని శుద్ధి చేస్తుంది.** కీళ్ల సంబంధ వ్యాధులను, విరేచనాలను తగ్గిస్తుంది. రోగనిరోధకశక్తిని పెంచుతుంది. జీర్ణక్రియను వృద్ధిచేస్తుంది.

**శరీర దుర్వాసనను తగ్గిస్తుంది.** అనేక ఔషధాల తయారీలో ఉపయోగపడుతుంది. సూక్ష్మక్రిమి సంహారిణిగా బాగా పని చేస్తుంది. మారేడు దళము గాలిని, నీటిని దోష రహితము చేస్తుంది. మారేడు పండ్లు, కాయలు, బెరడు, వేళ్ళు, ఆకులు, పూవులు అన్నీ కూడా ఔషధములుగా ఉపయోగపడతాయి. అతిసార వ్యాధికి దీని పండ్ల రసాయనం చాలా మంచి మందు. ఆయుర్వేదములో వాడు దశమూలములలో దీని వేరు ఒకటి. మొలలకు ఇది మంచి ఔషధము. మెంతిపొడితో కలిపి తీసుకుంటే మంచి రిజల్ట్స్ ఉంటాయి. దీని ఆకుల రసము షుగర్ వ్యాధి నివారణకు చాలా మంచిది.

మారేడు పండ్ల వాసన చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. **దీనిని శరీరానికి చల్లదనాన్నిచ్చే గుణం ఉంది.** అలాగే విరేచనకారిగా కూడ పనిచేస్తుంది. సగం పండిన పండు జీర్ణ శక్తిని పెంచుతుంది. బాగా పండిన పండులోని గుజ్జు రోజూ తింటే దీర్ఘకాలికంగా మలబద్ధ సమస్యతో సతమతమయ్యే వారికి ఎంతో ఉపయోగపడుతుంది. మారేడు గుజ్జుని పాలు, పంచదారతో కలిపి తీసుకుంటే వేసవి పానీయంగా కూడా బావుంటుంది. ప్రేగులను శుభ్రపరచడమే కాకుండా, వాటిని శక్తివంతంగా కూడా తయారుచేస్తుంది. మారేడులో ఉన్న విచిత్రం ఏమిటంటే బాగా పండిన పండు విరేచనకారిగా ఉపయోగపడితే, సగంపండిన పండు విరేచనాలు ఆగటానికి ఉపయోగపడుతుంది. జిగురు విరేచనాలవుతున్నా సగం పండిన మారేడు పండు ఎంతో ఉపకరిస్తుంది. విరేచనాలు తగ్గడానికి గుజ్జుగా కంటే ఎండబెట్టి, పొడుము గా చేసినది బాగా ఉపకరిస్తుంది.

**మారేడు ఆకుల కషాయాన్ని కాచుకుని తాగితే హైపవర్ ఎసిడిటీ లాంటి గ్యాస్ట్రిక్ సమస్యలు తగ్గుతాయి.** మారేడు ఆకుల కషాయాన్ని నువ్వుల నూనెతో కలిపి కాచి, దానిని తలస్నానానికి ముందుగా రాసుకుంటే తలస్నానం చేసిన తర్వాత జలుబు, తుమ్ములు వచ్చేవారికి బాగా ఉపయోగపడుతుంది. బిల్వ ఆకులు జ్వరాన్ని తగ్గిస్తాయి. బిల్వ ఆకుల కషాయము తీసి అవసరము మేరకు కొంచం తేనె చుక్కలు కలిపి తాగితే జ్వరము తగ్గుతుంది. కడుపు లోను, పేగులలోని పుండ్లు తగ్గించే శక్తి బిల్వ ఆకులకు, ఫలాలకు ఉన్నది. మలేరియాను తగ్గించే గుణము బిల్వ ఆకులకు , ఫలాలకు ఉన్నది. బిల్వ ఫలం నుండి రసం తీసి దానికి కొద్దిగా అల్లం రసం కలిపి తాగితే రక్తసంబంధిత ఇబ్బందులనుండి ఉపశమనం కలుగుతుంది. బిల్వ వేరు, బెరడు, ఆకులను ముద్దగా నూరి గాయాల మీద అద్దితే త్వరగా మానుతాయి. క్రిమి, కీటకాల విషానికి విరుగుడుగా పనిచేస్తుంది.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.

# యుటిఎఫ్ 4 వ నూతన జిల్లా కౌన్సిల్ సమావేశం




**కాకినాడ,డిశంబర్21.అక్షర టైమ్స్:-** తూర్పు గోదావరి జిల్లా, తాళ్లపూడి మండలంలో జరిగిన యూటీఎఫ్ 4 వ నూతన జిల్లా కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి

# అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కంబాల




**గోకవరం, డిశంబర్21. అక్షర టైమ్స్:-**మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతిని పురస్కరించుకొని, ఏపీ వ్యాప్తంగా నిర్వహిస్తున్న అటల్-మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా ఆదివారం కాకినాడలో త్రి లైట్స్ సెంటర్ నిర్వహించిన అటల్ బిహారీ వాజ్ పేయి కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆయన పిలుపు మేరకు రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం మూడు నియోజకవర్గాల నుంచి పది బస్సుల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు. కాకినాడ బయలుదేరి వెళుతున్న బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. కాకినాడకు వచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ని కంబాల శ్రీనివాసరావు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానానికి వెళ్లి, స్వామి వారి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అటల్ మోదీ సూపర్ పాలన యాత్రలో పాల్గొని, వాజ్ పేయి కాంస్య విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

# శంఖవరం మండలం పల్స్ పోలియో 98.3% నమోదు


**- శంఖవరం ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రాజీవ్ కుమార్**




**శంఖవరం,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో శంఖవరం మండలం లో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయిందని డాక్టర్ రాజీవ్ కుమార్ అన్నారు చేసిన శంకవరం మండలంలో ఉన్న శంఖవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు పెదమల్లాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కలిపి మొత్తం 67 బూతులు ఏర్పాటు చేయడం జరిగింది.. ప్రజా ప్రతినిధులు, అధికారులు మండల పరిషత్ అధ్యక్షులు పర్వత రాజబాబు, టిడిపి సీనియర్ నాయకుడు పర్వత సురేష్, కార్యక్రమంలో పాల్గొన్నారు. అందులో భాగంగా మొత్తం మండలంలో ఉన్న 0-5 వయసు గల పిల్లలు మొత్తం 5698 నిర్దేశించడం జరిగింది. వీరికి మొదటి రోజు ఈ రోజు పల్స్ పోలియో బూతుల్లో మన శంఖవరం మండలం సంబంధించి మొత్తం 5461 పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. చుక్కలు వేసిన పిల్లలందరూ ఆరోగ్యంగా ఉన్నారు ఎలాంటి దుష్పరిణామాలు చోటు చేసుకోలేదు..మిగిలిన పిల్లలకు రేపు మరియు ఎల్లుండి ఆశా కార్యకర్తలు ఏఎన్ఎం ద్వారా ఇంటింటా సర్వే చేసి మిగిలి ఉన్న పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది అన్నారు.

# భీమవరంలో సందడి చేసిన సినీనటి నేహా శెట్టి

**గోయజ్ సిల్వర్ జూవేలరీ షోరూంను ప్రారంభించిన సినీనటి నేహా శెట్టి**




**భీమవరం,డిసెంబర్21.అక్షర టైమ్స్:-** తనకు వడ్డాణం అంటే ఎంతో ఇష్టమని, ఇక్కడ వడ్డాణం కలెక్షన్స్ చూస్తుంటే అన్ని తీసేసుకోవాలని ఉందని సినీనటి నేహా శెట్టి (డీజే టిల్లు ఫేం) అన్నారు. భీమవరం జెపి రోడ్డులో గోయజ్ సిల్వర్ జూవేలరీ షోరూంను శనివారం సినీనటి నేహా శెట్టి ప్రారంభించారు. గోయాజ్ సిల్వర్ జూవేలరీ షోరూంను ఇప్పటి వరకు 20వ షోరూంలున్నా 3వ స్టోర్ నేను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులో 19 స్టోర్లతో విస్తరించి భీమవరంలో 20వ స్టోర్ గా ప్రారంభమైందన్నారు. యువతులు అందంగా కనిపించేందుకు ఈ జ్యువెలరీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఈ షోరూంలో మంచి సిల్వర్ జ్యువెలరీ కలెక్షన్లు ఉన్నాయని సినీనటి నేహా శెట్టి అన్నారు. నిర్వాహకులు రవితేజ వేములూరి, ప్రియాంక వేములూరి మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే ప్రజల మన్ననలు పొందిన ఏకైక సిల్వర్ జ్యువెలరీ స్టోర్ గోయాజ్ అని, వెండి ఆభరణాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

# పోలియోరహిత సమాజానికి కృషి చేయాలి



**- వైయస్సార్సీపి మండల కన్వీనర్ పాటి రాంబాబు**

**గోకవరం,డిసెంబర్21.అక్షర టైమ్స్:**-పోలియోరహిత సమాజానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని వైసీపీ కన్వీనర్ పాటి రాంబాబు అన్నారు. రంప యర్రం పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు . దీనిలో భాగంగా చిన్నారికి పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఐదేళ్ల లోపు చిన్నారులకు తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేసి పోలియో నిర్మూలనకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక హెల్త్ అసిస్టెంట్ అనురాధ , వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్స్ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రంప యర్రం పాలెం లో ఘనంగా మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు




**గోకవరం,డిసెంబర్21.అక్షర టైమ్స్:**-మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఆదివారం రంప ఎర్రంపాలెం లో ఘనంగా నిర్వహించారు. స్థానిక దేవి సెంటర్ సమీపంలోని వైఎస్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటి రాంబాబు మాజీ సర్పంచ్ తొట్ట సత్యనారాయణ ఉపసర్పంచ్ దాకారపు ధర్మరాజు దంగేటి వెంకట రత్నం కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. అలాగే స్థానిక ఎస్సీ పేటలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన కార్యక్రమంలో భాగంగా సెంటర్లో పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడమైనది నాయకులు ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు గూర్చి కొనియాడారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాటి అప్పలరాజు, పాటి సత్తిబాబు గుప్తా, పాలిక రమణ, తలారి కాటమస్వామి బత్తిన రాజు బత్తిన వెంకట్రావు పెనుగొండ సత్యానందం, బత్తిన ప్రశాంత్ కుమార్ అల్లాడి సింహాచలం,కొవ్వాడ అన్నవరం, చింతపల్లి మహాలక్ష్మి, గాలి అప్పలరాజు, మొదలగు నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్..! 34% పెరగనున్న జీతాలు..?



ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పబోతున్నట్లు తెలిసింది. గుడ్‌న్యూస్ చెప్పబోతున్నట్లు తెలిసింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దీంతో వేతన సంఘం అమలు కోసం చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ 8వ వేతన సంఘం ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్లను గణనీయంగా పెంచేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయనున్నట్లు తెలిసింది.ఏకంగా 30 నుంచి 34 శాతం వరకూ పెంచేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసే అవకాశం ఉన్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. ఇది జనవరి 2026 లేదా 2027లో అమల్లోకి వచ్చే అవకాశం ఉందని బ్రోకరేజ్ సంస్థలు అంచనా వేస్తున్నాయి. 8వ వేతన సంఘం సిఫార్సుల వల్ల దాదాపు 44 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 68 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందనున్నారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాపై దాదాపు రూ.1.8 లక్షల కోట్ల అదనపు భారం పడే అవకాశం ఉంది.ప్రతి పదేళ్లకు ఒక వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తూంటారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల వేతన నిర్మాణాలను ఈ కమిషన్ సమీక్షించి సవరిస్తుంటుంది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. జనవరి 2016 డిసెంబర్ 2025 మధ్య ఏడో వేతన సంఘం 14 శాతం జీతాల పెంపును అమలు చేసిన విషయం తెలిసిందే

# పన్నులు పిండేస్తున్నారు.. గత 11 ఏండ్లలో 274 శాతం పెరుగుదల

కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు పన్నులతో ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తున్నది. 11 ఏండ్ల క్రితం గద్దెనెక్కిన ఈ ప్రభుత్వ పెద్దలు.. పన్ను పోటును మరింత పదునెక్కించారు మరి.

**దేశంలో ఏటా ప్రత్యక్ష పన్ను వసూళ్లు పైపైకి..**

వార్షిక వసూళ్లు రూ.7 లక్షల కోట్ల నుంచి 27 లక్షల కోట్ల వరకు ఎగిసిన వైనం

కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు పన్నులతో ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తున్నది. 11 ఏండ్ల క్రితం గద్దెనెక్కిన ఈ ప్రభుత్వ పెద్దలు.. పన్ను పోటును మరింత పదునెక్కించారు మరి. ఈ దశాబ్దానికిపైగా కాలంలో దేశంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు ఏకంగా 274 శాతం పెరిగిపోయాయంటే పన్నుల భారం ఏ స్థాయిలో ఎక్కువైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కాంగ్రెస్ నేతృత్వంలోని గత యూపీఏ సర్కారు హయాంలో చివరి ఆర్థిక సంవత్సరమైన 2013-14లో రూ.7.22 లక్షల కోట్లుగా ప్రత్యక్ష పన్నుల వసూళ్లుంటే.. గత ఆర్థిక సంవత్సరం (2024-25) రూ.27.03 లక్షల కోట్లుగా ఉన్నాయి.

**కొత్త పన్ను విధానంతో..**

కొత్త ఆదాయ పన్ను విధానంతో పన్ను మినహాయింపులు, కోతలకు తావు లేకుండా చేశారని కేంద్ర ప్రభుత్వంపై పలువురు ఆర్థిక నిపుణులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పాత పన్ను విధానంలో సేవింగ్స్‌కు, పెట్టుబడులకు ప్రాధాన్యత ఉండేదని, దీంతో దేశం పొదుపు దిశగా నిర్మాణాత్మకంగా అడుగులేసిందని పేర్కొంటున్నారు. అయితే ప్రతీ బడ్జెట్‌లో పాత పన్ను విధానానికి స్వస్తి పలికేలా.. కొత్త పన్ను విధానంలోనే మార్పులు చేస్తున్నారని, ఇది సరికాదన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. ఖజానాను నింపుకోవడానికి ప్రజలపై పన్నుల భారాన్ని మోపడం తగదని చెప్తున్నారు. నిజానికి వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు కూడా ఏటేటా పెరుగుతూపోతున్న సంగతి విదితమే. దీంతో అటు ప్రత్యక్ష, ఇటు పరోక్ష పన్నుల్ని ప్రజానీకం నుంచి సర్కారు పిండుకుంటున్నట్టవుతున్నది.




**రిఫండ్స్ విషయానికొస్తే..**

ఈ 11 ఏండ్లలో రిఫండ్స్ కూడా 474 శాతం పెరిగినట్టు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు చెప్తున్నది. 2013-14లో రూ.83,008 కోట్లుగా ఉన్న రిఫండ్స్.. 2024-25లో రూ.4,76,743 కోట్లుగా ఉన్నట్టు తేలింది. 2014 నుంచి ఇప్పటిదాకా చూసినైట్టెతే ఐటీ రిటర్న్స్ దాఖలుచేసేవారు 133 శాతం పెరిగారు. 2024-25లో 8.89 కోట్లకుపైగా ట్యాక్స్‌పేయర్స్ ఆదాయ పన్ను (ఐటీ) రిటర్నులను దాఖలు చేశారు. 2013-14లో 3.8 కోట్లుగానే ఉన్నారు. కాగా, గత 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి జూలై 10 వరకు రిఫండ్స్ అనంతరం నికర ప్రత్యక్ష పన్నుల ఆదాయం రూ.73,893 కోట్లుగా ఉన్నది. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి జూలై 10దాకా రూ.1.02 లక్షల కోట్లుగా నమోదైంది. ప్రత్యక్ష పన్ను వసూళ్లు ఈసారి రూ.6.65 లక్షల కోట్లుగా, పోయినసారి రూ.6.44 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏడాది క్రిందటితో పోల్చితే 3.17 శాతం పెరిగాయి

# క్రెడిట్‌కార్డులు తెగ వాడేస్తున్నారు..!




తక్కువ వేతనాలు కారణమట..! దేశంలో క్రెడిట్ కార్డుల వినియోగం భారీగా పెరుగుతోంది. ఈ ఏడాది తొలి ప్రథమార్థంలో దేశవ్యాప్తంగా క్రెడిట్ కార్డుల ద్వారా జరిగిన లావాదేవీలు 15శాతం పెరిగినట్లు ఆర్‌బీఐ గణాంకాలు చెప్పాయి. ఇ-కామర్స్, ఫుడ్ డెలివరీతో పాటు ఇతర అవసరాల కోసం క్రెడిట్‌కార్డుల వినియోగం పెరిగినట్లు భావిస్తున్నారు. దేశంలో క్రెడిట్ కార్డుల వినియోగం భారీగా పెరుగుతోంది. ఈ ఏడాది తొలి ప్రథమార్థంలో దేశవ్యాప్తంగా క్రెడిట్ కార్డుల ద్వారా జరిగిన లావాదేవీలు 15శాతం పెరిగినట్లు ఆర్‌బీఐ గణాంకాలు చెప్పాయి. ఇ-కామర్స్, ఫుడ్ డెలివరీతో పాటు ఇతర అవసరాల కోసం క్రెడిట్‌కార్డుల వినియోగం పెరిగినట్లు భావిస్తున్నారు. బ్యాంకులు సైతం ఈఎంఐ ఆఫర్లు, క్యాష్‌బ్యాక్, రివార్డ్ పాయింట్ల పేరుతో ఆఫర్లు సైతం ఇస్తున్నాయి. తాజాగా ఓ అధ్యయనంలో కీలక విషయాలు వెల్లడయ్యాయి.కువ్వ ఆదాయం ఉన్న వ్యక్తులు క్రెడిట్‌కార్డులపైనే ఎక్కువగా ఆధారపడుతున్నట్లు పేర్కొంది. థింక్ 360 ఏఐ అధ్యయనం ప్రకారం.. నెలకు రూ.50వేల కంటే తక్కువ జీతం ఉన్న వారిలో 93శాతం మంది క్రెడిట్‌కార్డులపై ఆధారపడుతున్నట్లు చెప్పింది. అదే సమయంలో స్వయం ఉపాధి పొందుతున్న 85శాతం మంది సైతం క్రెడిట్‌కార్డులపై ఆధారపడుతున్నట్లుగా అధ్యయనం వెల్లడించింది. ఇప్పుడు పే తర్వాత (బీఎన్‌పీఎల్) సేవలను 18శాతం స్వయం ఉపాధి, వేతన జీవులు 15శాతం మంది ఉపయోగిస్తున్నట్లు డేటా పేర్కొంది.ఈ అధ్యయనం రూ.20వేల మంది ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులపై నిర్వహించింది. ఈ సందర్భంగా థింక్ 360 ఏఐ ఫౌండర్, సీఈవో అమిత్ దాస్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న భారతదేశ క్రెడిట్ ల్యాండ్ స్కేప్‌లో క్రెడిట్‌కార్డులు, బీఎన్‌పీఎల్ ఇప్పుడు వేతన జీవులతో పాటు ఉపాధి పొందుతున్న వారికి ప్రతీ ఒక్కరికీ అవసరంగా మారాయన్నారు. పెరుగుతున్న ఫిన్ టెక్ కంపెనీలు డిజిటల్ లోన్ రెవల్యూషన్‌ను తీసుకువచ్చాయన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ కంపెనీలు రూ.92వేల కోట్లకుపైగా వ్యక్తిగత రుణాలు ఇచ్చాయి. ఇది మొత్తం రుణాల సంఖ్యలో 76శాతం ఉన్నట్లుగా సూచిస్తుందని పేర్కొన్నారు.

# భారత్‌లో టెస్లా ' మోడల్ కార్ల అమ్మకాలు..

రూ.59.89 లక్షల నుంచి ప్రారంభం ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో తొలి షోరూంను ప్రారంభించిన విషయం తెలిసిందే.ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ )కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం (టెస్లా భారత్‌లో తొలి షోరూంను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇవాళ ఉదయం ముంబై నడిబొడ్డున ఉన్న బాంద్రా కుర్లా కాంప్లెక్స్ లోని మేకర్ మ్యాక్సిటీ మాల్‌లో టెస్లా తన తొలి షోరూంను గ్రాండ్‌గా లాంచ్ చేసింది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది.భారత్‌లో (రియర్-వీల్ డ్రైవ్), లాంగ్-రేంజ్ వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్-వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు, లాంగ్-



రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి 'ఆన్ రోడ్' ధరల్ని పరిశీలిస్తే వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్-రేంజ్ వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది.ఈ వాహనాలు చైనాలోని టెస్లా షాంఘై గిగాఫ్యాక్టరీ నుంచి దిగుమతయ్యాయి. ఈ వై మోడల్ వేరియంట్ ధరలు అమెరికాలో 44,990 డాలర్లు (భారత కరెన్సీలో రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్ (రూ.31.57 లక్షలు), జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09

# అత్యుత్తమ బ్యాంక్ ఎస్బీఐ




ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ).. ఈ ఏడాదికిగాను ప్రపంచంలోనే అత్యుత్తమ కన్స్యూమర్ బ్యాంక్‌గా నిలిచింది. గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ఈ అవార్డును ప్రకటించినట్టు ఓ ప్రకటనలో శుక్రవారం ఎస్బీఐ తెలియజేసింది.ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ).. ఈ ఏడాదికిగాను ప్రపంచంలోనే అత్యుత్తమ కన్స్యూమర్ బ్యాంక్‌గా నిలిచింది. గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ఈ అవార్డును ప్రకటించినట్టు ఓ ప్రకటనలో శుక్రవారం ఎస్బీఐ తెలియజేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకర్లు, విశ్లేషకులు, కార్పొరేట్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్‌ల నుంచి అభిప్రాయాలను సేకరించి.. వాటిని సమగ్రంగా పరిశోధించి, విశ్లేషించిన తర్వాతే అవార్డుల కోసం ఎంపిక జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్బీఐ వివరించింది. కాగా, అమెరికాలోని వాషింగ్టన్ డీ.సీలో జరుగబోయే అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్)/ప్రపంచ బ్యాంక్ వార్షిక సమావేశాల్లో భాగంగా ప్రపంచ అత్యుత్తమ బ్యాంక్ పేరిట ఈ ఏడాది అక్టోబర్ 18న నిర్వహించే వార్షిక కార్యక్రమంలో ఎస్బీఐ చైర్మన్ సీఎస్ శెట్టికి గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ఈ అవార్డును బహూకరించనున్నది

**కస్టమర్ల అనుభవం ప్రధానం: శెట్టి**

'మా (ఎస్బీఐ) వృద్ధికి ఖాతాదారుల అనుభవమే ప్రధాన వ్యూహం' అని ఎస్బీఐ చైర్మన్ శెట్టి ఈ సందర్భంగా అన్నారు. ఎస్బీఐకి ఈ అవార్డు రావడంపట్ల ఆనందం వ్యక్తం చేస్తూ.. ఇందుకు కారణమైన కస్టమర్లకు, అంకితభావం కలిగిన ఉద్యోగులకు, ఇతర భాగస్వాములకు కృతజ్ఞతలు తెలిపారు. నిరంతర డిజిటల్ సేవలతోపాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోనూ అంతరాయం లేని బ్యాంకింగ్ కార్యకలాపాలకు పెద్దపీట వేస్తున్నట్టు చెప్పారు. ఎప్పటికప్పుడు కొత్త సాంకేతికతను అందిపుచ్చుకొని, ఖాతాదారులకు అత్యుత్తమ బ్యాంకింగ్ సేవల అనుభూతిని అందజేస్తున్నామన్న ఆయన.. కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత సర్వీసులనూ విస్తృతం చేస్తున్నట్టు వెల్లడించారు. 52 కోట్లకుపైగా కస్టమర్లకు సేవలందిస్తున్న ఎస్బీఐ నిబద్ధతకు ఈ ప్రపంచ స్థాయి గుర్తింపు నిదర్శనమని పేర్కొన్నారు. దేశ, విదేశాల్లో ఎక్కడ ఎస్బీఐ కార్యకలాపాలున్నా అక్కడ తమ ఖాతాదారులకు ప్రపంచ శ్రేణి బ్యాంకింగ్ సేవల్ని అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారుపభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ).. ఈ ఏడాదికిగాను ప్రపంచంలోనే అత్యుత్తమ కన్స్యూమర్ బ్యాంక్‌గా నిలిచింది. గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ఈ అవార్డును ప్రకటించినట్టు ఓ ప్రకటనలో శుక్రవారం ఎస్బీఐ తెలియజేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకర్లు, విశ్లేషకులు, కార్పొరేట్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్‌ల నుంచి అభిప్రాయాలను సేకరించి.. వాటిని సమగ్రంగా పరిశోధించి, విశ్లేషించిన తర్వాతే అవార్డుల కోసం ఎంపిక జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్బీఐ వివరించింది. కాగా, అమెరికాలోని వాషింగ్టన్ డీ.సీలో జరుగబోయే అంతర్జాతీయ ద్రవ్యనిధి

# బాలెనో, ఎర్టిగా వాహనాలు ప్రియం




మారుతి సుజుకీ..ఎర్టిగా, బాలెనో వాహన ధరలను 1.4 శాతం వరకు పెంచుతున్నట్టు ప్రకటించింది. ఈ రెండు మాడళ్లలో భద్రత ప్రమాణాలను మెరుగుపర్చడంలో భాగంగా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను నెలకొల్పింది. మారుతి సుజుకీ..ఎర్టిగా, బాలెనో వాహన ధరలను 1.4 శాతం వరకు పెంచుతున్నట్టు ప్రకటించింది. ఈ రెండు మాడళ్లలో భద్రత ప్రమాణాలను మెరుగుపర్చడంలో భాగంగా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను నెలకొల్పింది. దీంతో వీటి ధరలను పెంచాల్సి వచ్చిందని కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది.ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ బాలెనో రూ.6.7 లక్షల నుంచి రూ.9.92 లక్షల లోపు, ఎర్టిగా రూ.8.97 లక్షల నుంచి రూ.13.25 లక్షల లోపు లభించనున్నాయి

# ఐవోబీ వడ్డీరేట్ల తగ్గింపు

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్(ఐవోబీ) రుణగ్రహీతలకు శుభవార్తను అందించింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని పది బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్(ఐవోబీ) రుణగ్రహీతలకు శుభవార్తను అందించింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని పది బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. తగ్గించిన రేట్లు వెంటనే అమలులోకి రానున్నట్లు బ్యాంక్ వెల్లడించిందిబ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఒక్కరోజు కాలపరిమితి కలిగిన రుణాలపై వడ్డీరేటును 8.25 శాతం నుంచి 8.15 శాతానికి దించిన సంస్థ..నెల రోజుల రుణాలపై ఎంసీఎల్ఆర్ 8.40 శాతానికి తగ్గించింది. అంతకుముందు ఇది 8.50 శాతంగా ఉన్నది. అలాగే మూడు, ఆరు, ఏడాది కాలపరిమితి కలిగిన రుణాలపై పది బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో వడ్డీరేట్లు వరుసగా 8.55 శాతం, 8.80 శాతం, 9 శాతానికి దిగొచ్చాయి

# చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం..




సోషల్ మీడియా ద్వారా యూజర్లు ఫిర్యాదు ఓపెన్ ఏఐకి చెందిన చాట్‌బాట్ సవల్లో అంతరాయం ఏర్పడింది. సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఫలితంగా భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది యూజర్లు ఈ సమస్యను ఎదుర్కొన్నారు. చాట్‌బాట్‌ను ఓపెన్ చేస్తుంటే.. ఎర్రర్ మెసేజ్‌లు వస్తున్నాయి. చాట్ హిస్టరీ లోడ్ అవ్వట్లేదు. దీనిపై యూజర్లు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు.డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. భారత్ సహా ఉత్తర అమెరికా, ఐరోపా, ఆసియా దేశాల్లోని యూజర్లు ఈ సమస్యలు ఎదుర్కొన్నారు. దాదాపు 82 శాతం మంది యూజర్లు చాట్‌జీపీటీ సేవలు పొందలేకపోతున్నారు. మొబైల్ యాప్, వెబ్ రెండింటిలోనూ ఈ సమస్యను ఎదుర్కొన్నట్లు యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అంతేకాదు లాగిన్, నెట్‌వర్క్ ఎర్రర్, యాప్ సంబంధిత ఇతర సమస్యలు కూడా ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదు చేస్తున్నారు. తాజా సమస్యపై 'ఓపెన్‌ఏఐ సంస్థ స్పందించింది. సమస్యను గుర్తించామని, దాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. చాట్‌జీపీటీ రికార్డ్ మోడ్, సోరా, కోడెక్స్ వంటి సేవల్లో అంతరాయం ఉన్నట్లు తెలిపింది

# ద్విచక్ర వాహనాలపై ఒకే తరహా జీఎస్టీ!




ద్విచక్ర వాహనాలపై ఒకే తరహా జీఎస్టీని విధించాలని లగ్జరీ బైకుల సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ కోరుతున్నది. జీఎస్టీ హేతబద్ధికరణలో భాగంగా అన్ని రకాల ద్విచక్ర వాహనాలపై 18 శాతం పన్నును విధించాలని సూచించింది. ప్రస్తుతం చిన్న స్థాయి బైకులపై 18 శాతన్యూఢిల్లీ, ఆగస్టు 30 : ద్విచక్ర వాహనాలపై ఒకే తరహా జీఎస్టీని విధించాలని లగ్జరీ బైకుల సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ కోరుతున్నది. జీఎస్టీ హేతబద్ధికరణలో భాగంగా అన్ని రకాల ద్విచక్ర వాహనాలపై 18 శాతం పన్నును విధించాలని సూచించింది. ప్రస్తుతం చిన్న స్థాయి బైకులపై 18 శాతం జీఎస్టీ విధిస్తుండగా, ప్రీమియం బైకులపై 28 శాతం జీఎస్టీతోపాటు పరిహారం సెస్‌ను 1 శాతం నుంచి 22 శాతం లోపు విధిస్తున్నారు.దీంతో ప్రీమియం బైకుల ధరలు అధికంగా ఉండటంతో కస్టమర్లు కొనుగోలు చేయడానికి ముందుకు రావడం లేదని, దీంతో కేంద్ర సర్కార్ జోక్యం చేసుకొని ఈ బైకులపై ఒకే తరహా జీఎస్టీని విధించాలని ఐచర్ మోటర్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సిద్ధార్థ లాల్ తెలిపారు. 350 సీసీ కంటే తక్కువ సామర్థ్యం కలిగిన బైకులపై తక్కువ జీఎస్టీని విధంచడంతో ఈ తరహా బైకులకు డిమాండ్ నెలకొంటుందని ఆశిస్తున్నట్టు, అలాగే ఆపై సామర్థ్యం కలిగిన బైకులపై అధికంగా వసూలు చేస్తే ఈ రంగ బైకుల విక్రయాలు పడిపోయే ప్రమాదం ఉందన్నారు

# యిల్ అవుట్ ప్రకటించండఅమెరికా టారిఫ్‌ల నేపథ్యంలో కార్పెట్ ఇండస్ట్రీ వర్గాల డిమాండ్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాలతో పడనున్న భారాన్ని తగ్గించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బెయిల్ అవుట్ ప్యాకేజీ ప్రకటించాలని కార్పెట్ ఇండస్ట్రీ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. భాదోహి(యూపీ), ఆగస్టు 30: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాలతో పడనున్న భారాన్ని తగ్గించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బెయిల్ అవుట్ ప్యాకేజీ ప్రకటించాలని కార్పెట్ ఇండస్ట్రీ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. అమెరికాకు ఎగుమతయ్యే వాటిలో అత్యధికంగా కార్పెట్లు ఉండటంతో వీటి మీద ఆధారపడుతున్న వారిపై జీవితాలపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపనున్నదని, వెంటనే కేంద్రం జోక్యం చేసుకొని ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలని కోరుతున్నారు.వీరిలో ఆల్ ఇండియా కార్పెట్ తయారీదారుల సంఘం(ఏఐసీఎంఏ), కార్పెట్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్(సీఈపీసీ) సభ్యులు కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను కలుసుకొని విజ్ఞప్తి చేశారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి రూ.16,800 కోట్ల విలువైన కార్పెట్లు ఎగుమతి కాగా, వీటిలో 60 శాతం అమెరికాకు ఎగుమతి కావడం విశేషం. మిగతా 40 శాతం యూరోపియన్ దేశాలకు అయ్యాయి. టంప్ తీసుకున్న నిర్ణయంతో ఈ రంగంపై ఆధారపడుతున్నవారు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉన్నదని అక్కడి ఉత్పత్తిదారులు ఆందోళన చెందుతున్నారు





# నెల తిరక్కుండానే ఓటీటీలోకి 'ఆంధ్ర కింగ్ తాలూకా'..

రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా' తెలుగు సినీ అభిమాని కథగా నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమా విడుదలై నెల కూడా తిరక్కుండానే ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 25 నుంచి తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. విషయాన్ని తెలుపుతూ నెట్‌ఫ్లిక్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. మహేశ్‌బాబు.పి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కన్నడ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. సూర్య(ఉపేంద్ర) పేరుమోసిన సూపర్‌స్టార్. అశేషమైన అభిమానుల అతని సొంతం. అయితే.. తనకు బ్యాడ్ పిరియడ్ నడుస్తూ ఉంటుంది. విడుదలైన సినిమాలన్నీ ఫ్లాపులవుతుంటాయి. ఈ క్రమంలో సూర్య వందవ చిత్రం షూటింగ్ మధ్యలోనే ఆగిపోతుంది. చిత్రాన్ని నిర్మించలేనని నిర్మాత చేతులెత్తేస్తాడు. ఓ మూడు కోట్లు ఉంటే సినిమా పూర్తవుతుంది. ఆ మూడు కోట్ల కోసం సూర్య ప్రయత్నాలు మొదలుపెడతాడు. ఈ క్రమంలో ఓ నిర్మాతను డబ్బు అడుగుతాడు. అతను తన కొడుకు హీరోగా పరిచయం అవుతున్న సినిమాలో తండ్రి పాత్ర వేస్తే డబ్బు సర్దుతానంటాడు. ఎన్ని ప్రయత్నాలు చేసినా డబ్బు సమకూరకపోవడంతో చివరికి ఆ నిర్మాత పెట్టిన షరతుకి ఓకే చెప్పాలనుకుంటాడు. తన నిర్ణయాన్ని ఆ నిర్మాతకు చెప్పేలోపే సూర్య అకౌంట్‌లో మూడు కోట్లు పడతాయి. ఆ డబ్బు ఎవరు వేశారో సూర్యకు అర్థం కాదు. రాజమండ్రి దగ్గర్లోని ఓ పల్లెటూరి కుర్రాడు ఆ మూడు కోట్లు వేశాడని తెలిసి సూర్య షాక్ అవుతాడు. అతను తన అభిమాని తెలుసుకున్న సూర్య.. అతన్ని కలవాలని బయలు దేరతాడు? మరి సూర్య అభిమానిని కలిశాడా? ఓ పల్లెటూరి కుర్రాడికి ఈ మూడు కోట్లు ఎలా వచ్చాయి? అసలు ఆ కుర్రాడెవరు? అతని కథేంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు కథ.

## మట్టి మనుషుల కథతో 'దండోరా'.. ఆకట్టుకుంటున్న ట్రైలర్!


గ్రామీణ నేపథ్యంలో సాగే సందేశాత్మక చిత్రాలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారన్న విషయం తెలిసిందే. తాజాగా అదే కోవలో తెలంగాణ సంస్కృతి, సామాజిక అంశాల కలబోతగా వస్తున్న చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో విడుదల చేస్తుండటం సినిమాపై మరింత అంచనాలను పెంచింది. విదేశాల్లో కూడా ఈ సినిమా భారీ ఎత్తున విడుదల కానుంది. సుమారు 200కు పైగా థియేటర్లలో ప్రదర్శితం కాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి, ఈ నెల 23నే అక్కడ ప్రీమియర్స్ పడనున్నాయి. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా వారం కూడా లేకపోవడంతో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. గ్రామాల్లో ఇంకా కులం అడ్డుగోడలు తొలగిపోలేదని ఈ ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. ప్రారంభంలోనే ఊరి బయట శవాన్ని మోసుకెళ్తున్న దృశ్యాలు, "మన చావు పుట్టుకలన్నీ ఈ ఊరి బయట రాసిండ్రా ఆ దేవుడు.." అనే డైలాగ్ ఈ సినిమాలో ఉన్న సామాజిక కోణాన్ని ఎత్తి చూపుతోంది. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మానికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందుమాధవి, రాధ్య, అదితి భావరాజు వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. మార్క్ కె. రాబిన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తెలంగాణ మట్టి వాసనతో కూడిన కథలను ఇష్టపడే వారికి 'దండోరా' ఒక మంచి అనుభూతిని ఇస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.





## డిసెంబర్ 25న థియేటర్లలోకి 'ఈషా'.. వెన్నులో వణుకు పుట్టిస్తున్న కొత్త వార్నింగ్ వీడియో!

ఇటీవల 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' వంటి వరుస కల్ట్ హిట్స్ అందించిన సక్సెస్‌ఫుల్ జోడీ బన్నీ వాస్, వంశీ నందిపాటి. వీరిద్దరూ కలిసి ఇప్పుడు ప్రేక్షకులకు ఒక క్రేజీ హారర్ అనుభూతిని పంచడానికి సిద్ధమయ్యారు. వీరి సరికొత్త హారర్ థ్రిల్లర్ 'ఈషా' డిసెంబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ చిత్రం గురించి మేకర్స్ తాజాగా 'వార్నింగ్ వీడియో' పేరిట ఒక ఆసక్తికరమైన వీడియోను విడుదల చేశారు. సాధారణంగా హారర్ సినిమాలకు ట్రైలర్లు రావడం సహజం, కానీ ఇలా ప్రత్యేకంగా హెచ్చరిక వీడియో రావడం హారర్ జానర్‌లోనే ఇదే తొలిసారి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఆత్మలు, దెయ్యాలు లేవని బలంగా నమ్మే కొందరు స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలోని మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎండగట్టాలని వారు భావిస్తారు. ఈ క్రమంలో వారికి పృథ్వీరాజ్ (బబ్లూ) నుంచి ఒక సవాలు ఎదురవుతుంది. "ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..?" అంటూ ఆయన విసిరే ఛాలెంజ్‌తో ఈ స్నేహితుల బృందం ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడుతుంది. మనుషుల్లాగే కొన్ని స్థలాలు కూడా పుట్టుకతోనే శాపగ్రస్తమై ఉంటాయి.. కాలక్రమేణా అవి ఆత్మలకు నిలయాలుగా మారుతాయి" అని దర్శకుడు శ్రీనివాస్ మన్నె ఇచ్చిన వార్నింగ్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది.




## 'ది ప్యారడైజ్'లో 'బిర్యానీ'గా సంపూర్ణేష్ బాబు.. శ్రీకాంత్ ఓదెల మాస్టర్ ప్లాన్!

నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి ఒక షాకింగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో 'బర్నింగ్ స్టార్' సంపూర్ణేష్ బాబును ఒక సరికొత్త ఊర మాస్ అవతారంలో శ్రీకాంత్ ఓదెల చూపించబోతున్నాడు. ఎప్పుడూ తనదైన కామెడీతో నవ్వించే సంపూర్ణేష్ బాబును దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పూర్తిగా మార్చేశాడు. 'ది ప్యారడైజ్' చిత్రంలో సంపూ 'బిర్యానీ' అనే మాస్ పాత్రను పోషిస్తున్నారు. శుక్రవారం విడుదలైన ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పోస్టర్‌లో సంపూర్ణేష్ బాబు ఒంటి నిండా రక్తపు మరకలతో, భుజాన గొడ్డలి వేసుకుని, బీడీ తాగుతూ చాలా సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన కళ్లలో కనిపిస్తున్న క్రూరత్వం చూస్తుంటే, ఇందులో ఆయన కేవలం కామెడీకి పరిమితం కాకుండా ఒక పవర్‌ఫుల్ పాత్ర చేస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ చిత్రంలో హీరో నాని (జడల్) కి అత్యంత సన్నిహితుడైన స్నేహితుడిగా, ప్రాణమిచ్చే నమ్మకస్థుడిగా 'బిర్యానీ' పాత్ర ఉండబోతోంది. ఈ పాత్ర కోసం సంపూర్ణేష్ బాబు చాలా బరువు తగ్గి, తన బాడీ లాంగ్వేజ్‌ను కూడా పూర్తిగా మార్చుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది.

### శ్రీకాంత్ ఓదెల ప్లాన్ ఇదేనా?

దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తన సినిమాల్లో పాత్రలను చాలా సహజంగా, గంభీరంగా చూపిస్తారు. 'దసరా'లో కమెడియన్లను కూడా సీరియస్ పాత్రల్లో చూపించినట్లుగానే, ఇప్పుడు సంపూ లోని యాక్షన్ యాంగిల్‌ను బయటకు తీయబోతున్నారు. "హైదరాబాద్ నేపథ్యంలో సాగే కథలో 'బిర్యానీ' లేకుండా ఉండదు" అంటూ ఈ పాత్రను ఇంట్రడ్యూస్ చేసిన తీరు వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో నానితో పాటు, మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. ఈ సినిమా 2026 మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో (తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్) గ్రాండ్‌గా విడుదల కానుంది.

## ఆ రోజులు గుర్తొస్తే ఏడుపొస్తుంది.. హిందీ, సౌత్ ఇండస్ట్రీలపై రాధికా ఆప్టే ఫైర్



బాలీవుడ్‌తో పాటు సౌత్ చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రాధికా ఆప్టే సినీ రంగంలో తన ఇరవై ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న వివక్ష అలాగే బాడీ షేమింగ్ గురించి ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆ రోజులు గుర్తుకు వస్తే ఇప్పటికీ తన గుండె ఆగిపోయినంత పని అవుతుందని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా 2000వ దశకం చివరలో ఆర్థిక ఇబ్బందుల వల్ల కొన్ని దక్షిణాది సినిమాల్లో నటించాల్సి వచ్చిందని, అప్పుడు షూటింగ్ సెట్స్‌పై ఉన్న పరిస్థితులు అత్యంత దారుణంగా ఉండేవని ఆమె పేర్కొన్నారు. ఒక చిన్న ఊరిలో జరిగిన షూటింగ్ సమయంలో సెట్ అంతా మగవారే ఉండేవారని, అక్కడ తన శరీరాకృతి గురించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసేవారని రాధిక వెల్లడించారు. సెట్‌లో ఉన్నవాళ్లు నా బమ్స్ మరియు బ్రెస్ట్స్ దగ్గర ప్యాడింగ్ పెంచమని అడిగేవారు. 'అమ్మా.. మోర్ ప్యాడింగ్' అని పిలిచేవారు. ఆ మాటలు విన్నప్పుడు తనకు నవ్వాలో ఏడవాలో అర్థమయ్యేది కాదని రాధికా వాపోయింది. అప్పట్లో తనకు రక్షణగా మేనేజర్లు, ఏజెంట్లు ఎవరూ లేకపోవడంతో ఒంటరిగా ఆ మానసిక వేదనను అనుభవించానని, ఆ పరిస్థితులు తనను ఇప్పటికీ మానసిక గాయానికి (%ఊతీఝబఝ%) గురిచేస్తాయని ఆవేదన చెందారు. హిందీ పరిశ్రమలో కూడా కొందరు ప్రభావవంతమైన వ్యక్తుల ప్రవర్తన నచ్చక తానంతట తానే పెద్ద ప్రాజెక్టుల నుంచి తప్పుకున్నానని, ఒకవేళ వారి పేర్లు బయటపెడితే ప్రపంచమంతా షాక్ అవుతుందని ఆమె తెలిపింది. పరిశ్రమలో ఉన్నత స్థాయిలో ఉన్న మహిళలు కూడా వ్యవస్థను మార్చడానికి ప్రయత్నించకపోవడం విచారకరమని అభిప్రాయపడిన రాధికా ఆప్టే, ప్రస్తుతం తన తాజా చిత్రం 'సాలీ మొహబ్బత్' జీ5లో స్ట్రీమ్ అవుతున్న సందర్భంగా ఈ విషయాలను పంచుకుంది.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri - 515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,Anantapur District,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com